జాతీయ తెలుగు దినపత్రిక

RNI - TGTEL/25/A0348

# సందేశ టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు



తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికీ అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435



PUBLISHED: TG & AP | సంపుటి : 1 | సంచిక: 116 | శుక్రవారం 19 సెప్టెంబరు – 2025 | పేజీలు : 8 | వెల 2 /-

Published from : Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.


## సింగరేణి భూగర్భ గనిలో ప్రమాదం.. కార్మికులకు అస్వస్థత..



జయశంకర్ భూపాలపల్లి:(సందేశం టైమ్స్) సింగరేణి భూగర్భ గనిలో ప్రమాదం చోటుచేసుకుంది. కేటీకే 5 ఇంక్లైన్ రెండో లెవెల్ వద్ద వెల్డింగ్ చేస్తున్న క్రమంలో నిప్పు అంటుకుని విషవాయువులు వెలువడ్డాయి. ఈ ప్రమాదంలో అన్వేశ్, ప్రదీప్ అనే ఇద్దరు కార్మికులు అస్వస్థతకు గురయ్యారు. వెంటనే అప్రమత్తమైన తోటి కార్మికులు బాధితులను చికిత్స నిమిత్తం సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించారు.మొదటి షిఫ్ట్ ముగిసే సమయానికి ఈ దుర్ఘటన జరిగినట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న రెస్క్యూ, ఫైర్, సేఫ్టీ సిబ్బంది ముమ్మర సహాయక చర్యలు చేపట్టారు.

# ఆ కలెక్టర్‌పై ప్రభుత్వం సీరియస్..




రాజన్న సిరిసిల్ల, సెప్టెంబరు 18(సందేశం టైమ్స్) : రాజన్న సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పై తెలంగాణ ప్రభుత్వం సీరియస్ అయింది. ప్రజా పరిపాలన దినోత్సవం సందర్భంగా కలెక్టర్ ప్రోటోకాల్ పాటించకపోవడాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. జెండా ఆవిష్కరణ సమయానికి హాజరు కాకపోవడంతోపాటు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు స్వాగతం పలకడంలో కలెక్టర్ నిర్లక్ష్యం వహించారు. ఈ విషయంపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సీఎంవోకు ఫిర్యాదు చేశారు ఆది శ్రీనివాస్ . దీంతో ఈ సంఘటనకు సంబంధించి రాతపూర్వకంగా వివరణ ఇవ్వాలని కలెక్టర్ కు నోటీసులు జారీ చేసింది ప్రభుత్వం. అధికారికంగా నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిబంధనలు పాటించకుండా వ్యవహరించిన తీరును సర్కార్ తప్పుబట్టింది. రోజురోజుకూ వివాదాస్పదంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మారుతున్నారని సర్కార్ సీరియస్ అయింది. ఓ భూ నిర్వాసితుడి విషయంలోనూ నిన్న కోర్టు ఆయనకు వారెంట్ జారీ చేసింది. ఈ క్రమంలో ఈరోజు(గురువారం) జిల్లావ్యాప్తంగా ఆది శ్రీనివాస్‌కు మద్దతుగా నిరసన తెలిపారు బీసీ సంఘాల నేతలు. ఈ మేరకు కలెక్టర్ సంజయ్ ఝాకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నోటీసులు జారీ చేశారు. సోమవారం మధ్యాహ్నం 3 గంటల్లోపు వివరణ ఇవ్వాలని సీఎస్ ఆదేశించారు. కలెక్టర్ ఇచ్చే వివరణను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## హైకోర్టులో మాజీ మంత్రి హరీష్ రావు పిటీషన్



హైదరాబాద్: మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీష్ రావు హైకోర్టును ఆశ్రయించారు. తనపై బాచుపల్లి పోలీస్‌స్టేషన్‌లో నమోదైన క్రిమినల్ కేసును కొట్టేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. హరీష్ రావు నుంచి తనకు ప్రాణహాని ఉందని తెలంగాణ కాంగ్రెస్ నాయకుడు చక్రధర్ గౌడ్ బాచుపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. ఈ మేరకు హరీష్ రావుతో పాటు మరో ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదైంది.అయితే, కేవలం రాజకీయ కక్ష సాధింపుతోనే తనపై ఫిర్యాదు చేశారని, ఈ కేసును కొట్టివేయాలని హరీష్ రావు హైకోర్టులో పిటిషన్ వేశారు. పిటిషన్‌పై విచారించిన న్యాయస్థానం, పబ్లిక్ ప్రాసిక్యూటర్ (%బ్రా%)ను కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను వాయిదా వేసింది.


# గిన్నిస్ బుక్ రికార్డులో చేరేలా బతుకమ్మ సంబరాలు: మంత్రి జూపల్లి




హైదరాబాద్, సెప్టెంబరు 18 (సందేశం టైమ్స్) : బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతని, ప్రకృతిని గౌరవించడం, ప్రకృతిని కాపాడటం మనందరి బాధ్యతని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే బతుకమ్మ పండుగలో పెద్దఎత్తున పాల్గొని ప్రపంచానికి చాటి చెప్పాలని తెలిపారు. ఈనెల 21వ తేదీ నుంచి 31వ తేదీ వరకూ బతుకమ్మ పండుగ సంబరాలు జరుగుతాయని వెల్లడించారు మంత్రి జూపల్లి కృష్ణారావు. ఈనెల 21వ తేదీన వరంగల్ వెయ్యి స్తంభాల ఆలయం వద్ద బతుకమ్మ సంబరాలు ప్రారంభిస్తామని చెప్పుకొచ్చారు. గిన్నిస్ బుక్ రికార్డులో చేరే విధంగా సంబరాలు నిర్వహిస్తామని తెలిపారు. ఇవాళ(గురువారం) గాంధీభవన్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావు మీడియాతో మాట్లాడారు. బతుకమ్మ పండుగ బాధల నుంచి పుట్టిందని

మిగతా 2లో...

## ఓ వైపు ఐటీ.. మరోవైపు ఈడీ.. హైదరాబాద్‌లో వరుస సోదాలు




హైదరాబాద్, సెప్టెంబర్ 18(సందేశం టైమ్స్) : నగరంలో రెండో రోజు ఐటీ అధికారుల సోదాలు కొనసాగుతున్నాయి. వాసవి గ్రూప్ తోపాటు, కలాసా జ్యువెలరీ, క్యాప్స్ గోల్డ్ సంస్థలు ఐదేళ్లలో చెల్లించిన పన్నులపై అధికారు ఆరా తీస్తున్నారు. క్యాప్స్ గోల్డ్ కంపెనీ

మిగతా 2లో...

# బ్రిటిష్ హైకమిషనర్‌తో సీఎం భేటీ..



(సందేశం టైమ్స్) : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల చేసిన వినతి మేరకు, విద్యా రంగం, ఇతర సామాజిక–ఆర్థిక రంగాల్లో సహకారం అందించడానికి బ్రిటిష్ ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. ఈ క్రమంలో, భారతదేశంలో బ్రిటిష్ హైకమిషనర్ లిండీ కామెరాన్ తాజాగా హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుసుకున్నారు. ఈ సమావేశం రెండు దేశాల మధ్య భాగస్వామ్యాన్ని మరింత బలపరిచే దిశగా కీలకంగా ఉంది. యూకే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే చెవెనింగ్ అంతర్జాతీయ స్కాలర్‌షిప్ ప్రోగ్రాంలో తెలంగాణ విద్యార్థులకు కూడా అవకాశం కల్పించనున్నారు.

మిగతా 2లో...

## టీ హబ్ తరహాలోనే బి హబ్: మంత్రి శ్రీధర్ బాబు

(సందేశం టైమ్స్) : రాష్ట్రంలో లైఫ్ సైన్సెస్ రంగంలో అంకుర సంస్థలను ప్రోత్సహించేందుకు టీ హబ్ తరహాలోనే బీ హబ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. హైదరాబాద్‌ను కేవలం టెక్నాలజీ హబ్ గానే కాకుండా గ్లోబల్ డిజైన్ హబ్‌గా మార్చేందుకు తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తుందన్నారు. త్వరలోనే సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ఇన్ డిజైన్‌ను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు.



# రైతుల కోసం కోట్ల రూపాయలిచ్చిన ఈ ఎమ్మెల్యే సూపరెహే!



(సందేశం టైమ్స్) : ప్రజాప్రతినిధి అన్నవాళ్లు ప్రజల సమస్యలను పరిష్కరించాలి. ప్రజల చేత, ప్రజలతో, ప్రజల కోసం ఎన్నుకోబడిన రాజకీయ నాయకులు ప్రజల సమస్యలను పట్టించుకోకుండా, సొంత లాభం చూసుకుంటున్న ప్రస్తుత కాలంలో తన నియోజకవర్గంలో రైతులు సంక్షేమం కోసం, రైతులు యూరియా కష్టాలు తీర్చడం కోసం ఆసక్తికరమైన పనిచేశారు మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఔదార్యం తెలంగాణ రాష్ట్రంలో రైతులు యూరియా కొరతతో అల్లాడుతున్నారు. యూరియా కోసం ప్రాథమిక వ్యవసాయ కేంద్రాల ముందు, రైతువేదికల ముందు పడిగాపులు పడుతున్నారు. యూరియా వెయ్యక పంటలు పాడై పోతున్నాయని లబోదిబోమం టున్నారు. ఆరుగాలం శ్రమించి దేశానికి అన్నం పెట్టే అన్నదాత యూరియా దొరకక తీవ్ర ఆవేదనలో ఉన్నాడు. ఇక ఇటువంటి సమయంలో ప్రజాప్రతినిధులు వాళ్ళ సమస్యలను తీర్చడానికి తమవంతుగా ప్రయత్నం చేయాలి. అటువంటి ప్రయత్నమే మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి చేశారు.

## దేశంలో తెలంగాణ పోలీసులు No.1: డీజీపీ

మిగతా 2లో...

## నేను అన్ని మతాలను విశ్వసిస్తా: CJI గవాయ్

(సందేశం టైమ్స్): హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా మాట్లాడారంటూ వస్తున్న విమర్శలపై భారత ప్రధాన న్యాయమూర్తి గవాయ్ స్పందించారు. 'నేను అన్ని మతాలను విశ్వసిస్తా, గౌరవిస్తా. నా వ్యాఖ్యల్ని సోషల్ మీడియాలో తప్పుగా చూపించారు' అని ఆయన అన్నారు. ఖజురహోలో ధ్వంసమైన విష్ణువు విగ్రహ పునర్నిర్మాణానికి ఆదేశాలివ్వాలని దాఖలైన పిటిషన్ ను ఇటీవల సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఈ సందర్భంగా 'ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా ని సంప్రదించండి లేదా ఏదైనా చేయమని దేవుడినే వేడుకోండి' అని ఆయన వ్యాఖ్యానించారు.

# గిన్నిస్ బుక్ రికార్డులో చేరేలా బతుకమ్మ సంబరాలు: మంత్రి జూపల్లి

చరిత్రలో ఉందని వివరించారు. కొత్తగా కవులు, రచయితలను పిలిచి వారితో చర్చించి బతుకమ్మ పాటలు పాడేలా ప్లాన్ చేస్తామని పేర్కొన్నారు. బతుకమ్మ జరిగే ప్రాంతంలో ఘనంగా ఏర్పాట్లు చేస్తామని వెల్లడించారు మంత్రి జూపల్లి కృష్ణారావు. హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయంలోనూ మన సంస్కృతి తెలిసేలా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. బతుకమ్మ పండుగలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని కోరారు. బతుకమ్మ పండుగ చేసుకున్న తర్వాత చెరువులో వదలాలని... అందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. బతుకమ్మ పండుగపై అవగాహన కార్యక్రమాలు చేపడుతామని వెల్లడించారు మంత్రి. బతుకమ్మ పండుగ ముఖ్య ఉద్దేశం అందరూ కలిసి ఆత్మీయంగా చేసుకోవాలని.. ఇది వ్యక్తుల కార్యక్రమం కాదని, అందరి పండుగని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. బతుకమ్మ పండుగను రాజకీయం చేశారు: మహేష్ కుమార్ గౌడ్ కొందరు బతుకమ్మ పండుగను రాజకీయం చేశారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. వివిధ రకాల పాటలతో బతుకమ్మను రాజకీయం చేస్తున్నారని చెప్పుకొచ్చారు. తెలంగాణ సంప్రదాయం బతుకమ్మ పండుగని ఉద్ఘాటించారు. మొదటిరోజు చేసుకునే ఎంగిలి పువ్వు బతుకమ్మ దగ్గరి నుంచి చివరి సద్దుల బతుకమ్మ వరకూ ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసుకుని కాంగ్రెస్ శ్రేణులు ముందుకెళ్లాలని సూచించారు. బతుకమ్మ పండుగపై కొన్ని అపోహలు ఉన్నాయని మహేష్ గౌడ్ అన్నారు. బతుకమ్మ తెలంగాణ పండుగ.. తెలంగాణ సంప్రదాయమని చెప్పుకొచ్చారు. ప్రతి ఒక్కరూ పార్టీలకు అతీతంగా చేసుకోవాలని సూచించారు. హైదరాబాద్‌లో బతుకమ్మ కుంట బతుకమ్మ కోసం మళ్లీ వచ్చిందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## ఓ వైపు ఐటీ.. మరోవైపు ఈడీ..

# హైదరాబాద్‌లో వరుస సోదాలు

డైరెక్టర్ చందా శ్రీనివాసరావు కుటుంబ సభ్యుల ఇళ్లలో ఐటీ సోదాలు కొనసాగుతున్నాయి. చందా కుటుంబ సభ్యులు, డైరెక్టర్లుగా ఉన్న పలు కంపెనీల్లో కీలక ఆధారాలను ఐటీ అధికారులు సేకరించారు. హైదరాబాద్‌తో పాటు వరంగల్లోనూ ఐటీ దాడులు జరుగుతున్నాయి. చందా శ్రీనివాసరావుతో పాటు, చందా అభిషేక్, చందా సుధీర్ నివాసాల్లోను ఐటీ అధికారులు తనిఖీలు కొనసాగిస్తున్నారు. అటు వాసవి బిల్డర్స్‌పై కూడా ఐటీ సోదాలు జరుగుతున్నాయి. నిన్నటి నుంచి వాసవి ఆఫీస్, వాసవి చైర్మెన్ విజయ్ కుమార్ యర్రం ఇంట్లో సోదాలు కొనసాగుతున్నాయి. రాత్రి అంతా వాసవి ఆఫీస్‌లోనే ఐటీ అధికారులు ఉండి మరీ సోదాలు నిర్వహించారు.

# దేశంలో తెలంగాణ పోలీసులు No.1: డీజీపీ

దేశ వ్యాప్తంగా పోలీసులు పనితీరు పట్ల నిర్వహించిన నివేదికలో తెలంగాణ పోలీసులు దేశంలో %చీశీ%.1 స్థానంలో నిలిచిందని %ణ+రా% జితేందర్ తెలిపారు. %న్ణ%–వెంగళరావు నగర్‌లో నలంద విద్యాసంస్థల్లో విద్యార్థుల ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. క్రమశిక్షణ, నైతిక నాయకత్వం, ప్రజా సేవ పట్ల నిబద్ధతతో పని చేసే ఉత్తమ పౌరులుగా ఎదగాలని సూచించారు. జ్ఞానం, విలువల ద్వారా మార్గనిర్దేశం చేయబడిన నాయకుల తరాన్ని మన విద్యా సంస్థలు దేశానికి అందించాలన్నారు.

# బ్రిటిష్ హైకమిషనర్‌తో సీఎం భేటీ..

కో–ఫండింగ్ ప్రాతిపదికన ఈ స్కాలర్‌షిప్‌లను మెరిట్ విద్యార్థులకు అందించడానికి బ్రిటిష్ హైకమిషనర్ అంగీకరించారు. ఈ స్కాలర్‌షిప్‌ల ద్వారా తెలంగాణ విద్యార్థులు యూకేలోని ప్రముఖ యూనివర్సిటీల్లో ఉన్నత విద్యను అభ్యసించవచ్చు. తెలంగాణలో కొత్తగా రూపొందించనున్న విద్యా విధానం గురించి కూడా ముఖ్యమంత్రి బ్రిటిష్ హైకమిషనర్‌కు వివరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ హైకమిషనర్ గారెత్ విన్ ఓవెన్, పొలిటికల్ ఎకానమీ సలహాదారు నళిని రఘురామన్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

మూసీ నదిని పునరుద్ధరించే ప్రాజెక్టులో

హైదరాబాద్‌లోని మూసీ నదిని పునరుద్ధరించే ప్రాజెక్టులో బ్రిటిష్ కంపెనీలు భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. దీని పట్ల హైకమిషనర్ సానుకూలంగా స్పందించారు. ఇది హైదరాబాద్ నగరాభివృద్ధికి ఒక ముఖ్యమైన ప్రాజెక్టుగా భావిస్తున్నారు. తెలంగాణలో పెట్టుబడులకు అనువైన రంగాలను గుర్తించి,

వాటిలో బ్రిటిష్ కంపెనీల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించాలని సీఎం కోరారు. ముఖ్యంగా జీసీసీ (గల్ఫ్ కో–ఆపరేషన్ కౌన్సిల్), ఫార్మా, నాలెడ్జ్ సెంటర్లు, వివిధ అకాడమీల వంటి రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించాలని సూచించారు. హైదరాబాద్ ఫార్మాస్యూటికల్ పరిశ్రమకు ఒక కేంద్రంగా అభివృద్ధి చెందుతున్నందున.. ఈ రంగంలో యూకే సహకారం మరింత కీలకంగా మారనుంది.

## అక్టోబర్ 1 నుంచి అమల్లోకి ఆన్లైన్ గేమింగ్ చట్టం: కేంద్రం

ఆన్‌లైన్ గేమింగ్ కు సంబంధించిన కొత్త నియమాలు అక్టోబర్ 1 నుండి అమల్లోకి వస్తాయని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. ఇప్పటికే గేమింగ్ కంపెనీలు, వాటాదారులతో పలుమార్లు చర్చలు జరిపినట్లు ఆయన తెలిపారు. నియమాలు అమలు చేసే ముందు మరోసారి పరిశ్రమతో చర్చిస్తామని ఆయన చెప్పారు. ఆన్‌లైన్ మనీ గేమ్‌లను నిషేధించేందుకు కేంద్రం ఇటీవల ఆన్‌లైన్ గేమింగ్ బిల్లును తీసుకొచ్చింది. ఇది ఆన్‌లైన్ గేమింగ్ మార్కెట్‌ను నియంత్రించనుంది.

# ఖేడ్ లో ఘనంగా స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 18సెప్టెంబర్ సంగారెడ్డి జిల్లా: నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలో పురపాలక సంఘం కార్యాలయం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా గురువారం నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలో ఆక్సిజన్ పార్క్ వద్ద మున్సిపల్ కమిషనర్ జే జేగ్జీవన్, మున్సిపల్ మేనేజర్, మున్సిపల్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పరిసరాలను శుభ్రపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, యువత యువకులు తదితరులు పాల్గొన్నారు.

## "పోషకాహార లోపం నివారణకు ఆకుకూరలు, మునగ ఆకు తీసుకోవాలి: జిల్లా సంక్షేమ అధికారి దయానందరాణి"





సూర్యాపేట, సెప్టెంబర్ 18 (సందేశం టైమ్స్): పోషణ మాసం–2025 కార్యక్రమాల్లో భాగంగా సూర్యాపేట పట్టణంలోని అంబేద్కర్ నగర్ 1 అంగన్వాడీ కేంద్రంలో గురువారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి దయానందరాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "రోజువారీ ఆహారంలో ఉప్పు, నూనె, చెక్కరలను పరిమిత మోతాదులో వాడితేనే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. అలాగే ఆకుకూరలు, కూరగాయలు, ముఖ్యంగా మునగ ఆకు తీసుకోవడం ద్వారా రక్తహీనత సమస్యలను నివారించవచ్చు" అని సూచించారు. కిషోర్ బాలికలకు చాక్లెట్లు, బిస్కెట్లు, అధిక నూనెలో వేయించిన పదార్థాల బదులుగా ప్రతిరోజూ పల్లిపట్టి, నువ్వుల లడ్డు అందించడం మేలని చెప్పారు. ఆరు సంవత్సరాల లోపు పిల్లల బరువు, ఎత్తు ప్రతినెలా పరిశీలించి తల్లిదండ్రులకు వివరాలు తెలియజేయడం ద్వారా పోషకాహార లోపం రాకుండా చూడాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# టెలికాం అడ్వైజరీ కమిటీ మెంబర్ పట్లోళ్ల మల్లికార్జున్‌కు రాయికోడ్ మండల కమిటీ సన్మానం



సందేశం టైమ్స్ : నారాయణఖేడ్ ప్రతినిధి, సెప్టెంబర్ 18:సంగారెడ్డి జిల్లా: రాయికోడ్ మండలంలో నిర్వహించిన ఉపాధ్యాయ సన్మాన కార్యక్రమంలో, టెలికాం అడ్వైజరీ కమిటీకి నూతనంగా నియమితులైన పట్లోళ్ల మల్లికార్జున్ పాటిల్ ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా ఆయనకు రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగబలిజ సంఘం సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు బీసీ సంక్షేమ సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా ఉన్న శివశ్రీ పట్లోళ్ల మల్లికార్జున్ కీ సన్మానం లభించింది.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు శంకరయ్య స్వామి , మండల అధ్యక్షుడు దడువై పవన్ కుమార్, ప్రధాన కార్యదర్శి బసరాజ్ , కమిటీ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వెల్‌నెస్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




సందేశం టైమ్స్, సంగారెడ్డి టౌన్ ప్రతినిధి %–% సెప్టెంబర్ 17: సంగారెడ్డి పట్టణ పరిధిలోని లిటిల్ బడ్స్ స్కూల్ వద్ద, వెల్‌నెస్ హాస్పిటల్స్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడింది. ఈ శిబిరంలో ముఖ్యంగా పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టి, ప్రఖ్యాత బాల వైద్య నిపుణులు డా. సందీప్ చౌహాన్ మరియు డా. పవన్ కుమార్ లు వైద్య సేవలు అందించారు. విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్ బాలు సమన్వయకర్తగా సేవలు అందించారు.




కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశరు

## హైదరాబాద్ విమోచన దినోత్సవ వేడుకలకు సిద్ధమవుతున్న బీజేపీ నేతలు పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించనున్న కేంద్ర కార్యక్రమం



సందేశం టైమ్స్, సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 18: తెలంగాణ విమోచన దినోత్సవం (హైదరాబాద్ లిబరేషన్ డే) సందర్భంగా సెప్టెంబర్ 17న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో కేంద్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించనున్న వేడుకలకు భాజపా అధినేతలు భారీగా సన్నాహాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో కేంద్ర రక్షణ మంత్రి శ్రీ రాజ్ నాథ్ సింగ్ ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. ఆయనతో పాటు కేంద్ర మంత్రులు శ్రీ జి. కిషన్ రెడ్డి, శ్రీ గజేంద్ర సింగ్ షెకావత్, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్, మహారాష్ట్ర మంత్రులు, రాష్ట్ర బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రముఖ నాయకులు హాజరుకానున్నారు. ఈ వేడుకల్లో పాల్గొనాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు పిలుపునిచ్చారు. అలాగే బీజేపీ యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మహేందర్ , ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి రావాలని తెలంగాణ విమోచన కమిటీ చైర్మన్ ఎంఎల్సీ డాక్టర్ అంజిరెడ్డి వట్పల్లి మండల్ మర్వేల్లి గ్రామ తాజా మాజీ ఎంపీటీసీ తమ్మన్నగారి సంగన్న, కమిటీ సభ్యులతో కలిసి ఉత్సాహంగా ఆహ్వానించారు. ఇది స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహానాయకుల త్యాగాలను స్మరించుకునే సందర్భంగా, ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని నేతలు పిలుపునిచ్చారు



# సంపాదకీయం

## బిహార్‌ను మోదీ మ్యాజిక్ ఆకట్టుకునేనా

'బిహార్‌లో చొరబడిన ప్రతి ఒక్కరూ వెళ్లిపోవాల్సిందే..' అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ సోమవారం బిహార్‌లో పూర్ణియా జిల్లాలో మాట్లాడుతూ అన్నారు. బిహార్‌లో గత జనవరి నుంచి మోదీ ఏడవ పర్యటన ఇది. ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా మోదీ అక్కడి ప్రజలను దృష్టిలో ఉంచుకుని తన ఎన్నికల ప్రచారాస్త్రాలను సిద్ధం చేసుకుంటారు. బిహార్‌లో తన ప్రచారాన్ని ఏ దిశన మళ్లించబోతున్నారో ఇప్పటికే స్పష్టమైంది. బిహార్‌లో ఓటర్ల జాబితా సమగ్ర సవరణ పేరిట అనేక మంది ఓటర్లను జాబితా నుంచి తొలగించేందుకు ఎన్నికల కమిషన్ ఉధృతంగా చేపట్టిన ప్రక్రియను ప్రతిపక్షాలు మాత్రమే కాదు, సుప్రీంకోర్టు కూడా తప్పుపట్టింది. మొత్తం ఎస్ఐఆర్‌నే నిలిపివేస్తాం జాగ్రత్త అని సుప్రీంకోర్టు సోమవారం హెచ్చరించిందొ.ఎస్ఐఆర్‌ను వివాదరహితంగా నిర్వహించడంలో ఎన్నికల కమిషన్ పూర్తిగా విఫలమైంది. ఓట్ల చోరీ విషయంలో ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలకు కమిషన్ వద్ద స్పష్టమైన సమాధానాలు లేవు. నిజానికి ఎన్నికల కమిషన్ బీజేపీ ప్రభుత్వానికి ప్రయోజనం కన్నా నష్టం ఎక్కువ చేస్తుందనడంలో ఆశ్చర్యం లేదు. ఈ పరిస్థితి నుంచి బీజేపీని కాపాడాల్సిన బాధ్యతను మోదీయే పూర్తిగా తన భుజస్కంధాలపై వేసుకున్నారు. అక్రమ వలసదారుల వల్ల బిహార్, పశ్చిమ బెంగాల్, అస్సాం ప్రజలు తమ కూతుళ్లు, చెల్లెళ్ల భద్రత పట్ల ఆందోళనతో ఉన్నారని మోదీ ప్రకటించారు. అంటే అక్రమంగా వలసవచ్చిన వారు ఈ రాష్ట్రాల్లో చాలా అకృత్యాలకు పాల్పడుతున్నారని ఆయన ఆందోళన సారాంశం. పైగా ఇలాంటి వారిని కాపాడేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయని, యాత్రలు కూడా చేస్తున్నాయని మోదీ ఆరోపించారు. ఓట్ చోరీకి వ్యతిరేకంగా రాహుల్‌గాంధీ చేపట్టిన ఓటర్ అధికార్ యాత్రను ఉద్దేశంలో ఉంచుకునే ఆయన ఈ విమర్శలు చేస్తున్నట్లు స్పష్టమవుతోంది. ఉత్తరాదిన అత్యంత కీలక ప్రభావం చూపే బిహార్‌లో మాత్రం బీజేపీ గత కొన్ని దశాబ్దాలుగా విశ్వయత్నాలు చేస్తున్నప్పటికీ స్వంతంగా అధికారంలోకి రాలేని స్థితి ఉన్నది. మండల్ రాజకీయాలు ప్రవేశించిన తర్వాత లాలూ ప్రసాద్ యాదవ్ ఆవిర్భావంతో ఓబీసీలు, మైనారిటీలు సంఘటితమయ్యారు. 1995లో జార్జి ఫెర్నాండెజ్, నితీశ్‌కుమార్‌తో కలిసి లాలూతో వేరుపడ్డ తర్వాత కూడా 2005 వరకు లాలూ ఆధిపత్యాన్ని తగ్గించలేకపోయారు. 1998, 1999 లోక్‌సభ ఎన్నికల్లో, 2000లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఫెర్నాండెజ్, నితీశ్‌కుమార్‌లు ఇద్దరూ బీజేపీతో చేతులు కలిపారు. అప్పటికి లాలూ పశు గ్రాసం కుంభకోణంలో చిక్కుకుని తన భార్య రబ్రీదేవిని ముఖ్యమంత్రి చేయాల్సి వచ్చింది. 2000లో నితీశ్‌కుమార్ ముఖ్యమంత్రి అయినప్పటికీ మెజారిటీ నిరూపించుకోలేకపోవడంతో మళ్లీ రబ్రీదేవి ముఖ్యమంత్రి అయి 2005 వరకు అధికారంలో కొనసాగారు. ఆ తర్వాత ఎన్డీఏలో నితీశ్‌కుమార్ తిరుగులేని నాయకుడయ్యారు. 2010లో నితీశ్‌కుమార్ నాయకత్వంలోని జేడీ(యు) 115 సీట్లు సాధించగా, బీజేపీ 91 సీట్లు సాధించింది.కానీ బీజేపీలో క్రమక్రమంగా ఒక ప్రత్యామ్నాయ నాయకుడుగా నరేంద్రమోదీ అవతరిస్తున్న క్రమంలో నితీశ్‌కుమార్ మొదట్లో ఆయనను సరిగా అంచనా వేయలేకపోయారు. 2005, 2010లో మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉంటూనే బీజేపీకి దేశమంతా స్టార్ క్యాంపెనియర్‌గా అవతరిస్తున్నప్పుడు నితీశ్ ఆయనను విస్మరించారు. 2010లో ఘన విజయం తర్వాత ఆయనలో జాతీయ స్థాయిలో ఆకాంక్షను రేకెత్తించింది. మోదీని వ్యతిరేకిస్తే లాలూ ముస్లిం ఓట్ బ్యాంకును కూడా ఆకట్టుకోగలననుకున్నాడు. తొలుత బిహార్‌లో మోదీని ప్రచారానికి పంపవద్దని బీజేపీ నాయకత్వాన్ని అడ్డుకున్న నితీశ్‌కుమార్... మోదీని ప్రధానమంత్రి అభ్యర్థిగా ప్రకటించడంతో ఎన్డీఏ నుంచి తప్పుకున్నాడు. కానీ 2014లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో మోదీ ప్రభంజనంలో బిహార్‌లో బీజేపీకి 22 సీట్లు రాగా 40 సీట్లకు పోటీ చేసిన జేడీ(యు) 2 సీట్లకు పరిమితమైంది. దీనితో 2015లో అతడు మళ్లీ లాలూతో చేతులు కలిపి ముఖ్యమంత్రి పదవికోసం రాజీపడాల్సి వచ్చింది.ఒకప్పుడు నితీశ్‌కుమార్ తనను తీవ్రంగా వ్యతిరేకించి, తనను రాష్ట్రంలో అడుగుపెట్టనీయకుండా చేసినప్పటికీ అతడినే చేరదీసి బిహార్‌లో ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పాటు చేయగలగడం మోదీ ప్రత్యేకత. నిజానికి జేడీ(యు)%–%ఆర్‌జేడీ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత మోదీ ఢిల్లీ నుంచి కొన్ని వ్యూహాత్మక చర్యలు తీసుకున్నారు. మాఫియా డాన్, ఆర్‌జేడీ ఎంపీ షాహబుద్దీన్ 2016 సెప్టెంబర్‌లో వ్యూహాత్మకంగా విడుదల కావడం అందులో భాగం. అతడు బయటకు వచ్చీ రాగానే పెద్ద ఎత్తున ర్యాలీని నిర్వహించి నితీశ్‌కుమార్‌ను అసమర్థ ముఖ్యమంత్రిగా దూషించడం మొదలుపెట్టాడు. అదే సమయంలో లాలూ, తేజస్వి నివాసాలపై సీబీఐ దాడులు తీవ్రతరం కావడం మరో వ్యూహం. తన ప్రభుత్వ విశ్వసనీయత పడిపోతుండడం, ఆర్‌జేడీ నుంచి ఒత్తిళ్లను, అవమానాలను తట్టుకోలేకపోవడంతో నితీశ్ ఆర్‌జేడీతో తన స్నేహం పొసగదని గ్రహించి రాజీనామా చేశాడు. ఈ అదనుకోసమే ఎదురు చూసిన మోదీ, నితీశ్ రాజీనామా చేసిన మూడు గంటల్లోనే ఆయనకు మద్దతునిచ్చేందుకు బీజేపీ నాయకత్వాన్ని ఒప్పించారు. కేవలం 14 గంటల వ్యవధిలో బీజేపీ ఒక ముఖ్యమైన రాష్ట్రాన్ని చేజిక్కించుకోగలగడం మోదీ మాస్టర్ స్ట్రోక్ అని చెప్పక తప్పదు. అంతే కాదు, 2019 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ%–%జేడీ(యు) కూటమి 40 సీట్లలో 39 సీట్లు గెలుచుకోవడమే కాదు, 2020 అసెంబ్లీ ఎన్నికల్లో నితీశ్‌కుమార్ కంటే ఎక్కువ సీట్లు సాధించినా బీజేపీ ఆయనకే ముఖ్యమంత్రి పట్టాన్ని కట్టబెట్టింది. ఈ నేపథ్యంలో మరో రెండు నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న బిహార్‌లో పరిస్థితి ఏ విధంగా ఉంటుంది? గత రెండు దశాబ్దాలుగా అధికారంలో ఉన్న నితీశ్ ఆరోగ్య పరిస్థితి అంత బాగా లేదు. ఆయన నాయకత్వ ప్రభావం క్షీణిస్తోంది. బిహార్‌లో బీజేపీకి సారథ్యం వహించదగిన సమర్థులైన స్థానిక నాయకత్వం లేదు. మరోవైపు ప్రతిపక్షాలు కలిసికట్టుగా కార్యాచరణకు పూనుకుంటున్నాయి. కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ చేపట్టిన ఓటర్ అధికార్ యాత్ర ఆ పార్టీ పుంజుకునేందుకు తోడ్పడే అవకాశాలను కల్పించింది. ఈ పరిస్థితుల్లో బిహార్‌లో బీజేపీని ఆదుకోగలిగిన నాయకుడు మోదీ తప్ప మరెవరూ కనిపించడం లేదు. కానీ మోదీ ఒక్కరే బిహార్‌లో బీజేపీకి అత్యధిక సీట్లు సాధించి పెట్టగలరా అన్నది ఇప్పుడు రాజకీయ పరిశీలకుల ముందున్న ప్రశ్న. బీజేపీకి బలమైన సంస్థాగత సామర్థ్యం, క్రమశిక్షణ గల కేడర్, సైద్ధాంతిక స్పష్టత ఉన్నప్పటికీ నితీశ్‌తో చేతులు కలపకుండా స్వంతంగా అధికారంలోకి రాగలమనే ధైర్యం ఆ పార్టీకి లేదు. అంతేగాక, బిహార్ ఇంకా ఓబీసీ ఆధిపత్య రాష్ట్రం. బీజేపీ ఆ రాష్ట్రంలో ఇంకా అగ్రవర్ణాల పార్టీ అన్న ముద్ర పోగొట్టుకోలేదు. నితీశ్ వంటి నేతను స్వంతంగా సృష్టించుకోలేదు. ఆ రాష్ట్రంలో పట్టణ జనాభా ఇప్పటికీ 15 శాతం దాటలేదు.

## చెట్లను నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం




సందేశం టైమ్స్:సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి సెప్టెంబర్ 18: సంగారెడ్డి జిల్లా తారా ప్రభుత్వ కళాశాల వనమహోత్సవములో భాగంగా సంగారెడ్డి ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో సంగారెడ్డి మున్సిపాలిటీ వారి సహకారంతో ఏక్ పేడ్ మాకే నామ్ ఫర్ లో భాగంగా చెట్లను నాటడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపినారు.చెట్లు పర్యావరణాన్ని పరిరక్షించి జీవరాశి మనుగడకు తోడ్పడతాయని, చెట్లను నాటి పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని తెలిపినారు. కేంద్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఏక్ పేడ్ మాకే నామ్ ఫర్ అనే కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తూ దేశములో అడవుల శాతాన్ని 33 శాతానికి పెంచడానికి కృషి చేస్తున్నదని, అందులో భాగంగా తెలంగాణ ప్రభుత్వము హరితహారం, వనమోహత్సవమనే కార్యక్రమాల ద్వారా చెట్ల పెంపకానికి ప్రాధాన్యత ఇస్తున్నదని, ప్రతి ఒక్కరూ కనీసం ఒక్క చెట్టు అయినా నాటి దానిని కాపాడాలని, అప్పుడే పర్యావరణంలో సమతుల్యత ఏర్పడి జీవరాశి మనగడకు ఎటువంటి ప్రమాదం వాటిల్లదని తెలిపినారు. చెట్లు ప్రమాదకరమైన విషవాయువులను పీల్చుకొని, జీవరాశికి కావలసిన ఆక్సిజన్ ను వదులుతాయని, అటువంటి చెట్టను నాటి పరిరక్షించాల్సిన బాధ్యత మన అందరిని తెలిపినారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లు నిర్మల, డాక్టర్ జగదీశ్వర్, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ వాణి, డాక్టర్ జోష్న ఐ క్యు ఏసి కన్వీనర్ డాక్టర్ మల్లిక, అధ్యాపకులు దేవేందర్, అరుణ్ కుమార్ ఇతర అధ్యాపక బృందము విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. 240 చెట్లను నాటడం జరిగిందని తెలిపినారు.

## ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల చెల్లింపులో జాప్యం ఉండకూడదు

### సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య





సందేశం టైమ్స్, సంగారెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జి %–% సెప్టెంబర్ 18: సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలంలో గురువారం నిర్వహించిన విస్తృత పర్యటనలో జిల్లా కలెక్టర్ డాక్టర్ పి. ప్రావీణ్య గారు పలు అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (%ూాఎజ%), కస్తూరిబా బాలికల పాఠశాల మరియు నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు.కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, నిర్మాణ దశలను బట్టి లబ్ధిదారుల ఖాతాల్లో బిల్లుల చెల్లింపులో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ అధికారులు, %ూాజు% లను ఆదేశించారు. ఫోటోలు ఇంకా అప్‌లోడ్ చేయనివుంటే వెంటనే పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామంలో మంజూరైన ఇండ్ల సంఖ్య, అందులో ఎన్ని నిర్మాణ దశలో ఉన్నాయో, ఎన్ని బేస్మెంట్/ స్లాబ్ లెవెల్ వరకూ పూర్తి అయ్యాయో ఎంపీడీఓ ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఇప్పటికే నిర్మాణ దశ పూర్తిచేసిన లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమ అయినాయా అని పరిశీలించారు.

**విద్యా, ఆరోగ్య రంగంపై ప్రత్యేక దృష్టి:**

కస్తూరిబా పాఠశాలలో తరగతి గదులు, రిజిస్టర్లు, వంటశాల, భద్రపరిచే గదిని పరిశీలించిన కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని, అందుకోసం అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. మధ్యాహ్న భోజనంలో పోషక విలువలు కలిగిన ఆహారం అందించాలన్నారు. అలాగే విద్యార్థులు తరగతులకు క్రమం తప్పకుండా హాజరయ్యేలా ఉపాధ్యాయులు పర్యవేక్షించాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. వంట సిబ్బంది పరిశుభ్రత పాటించాలనీ, తాజా కూరగాయలు, నాణ్యమైన సరుకులు వినియోగించాలన్నారు.

**వైద్య సేవలపై సమీక్ష:**

కొండాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, %ఙూా% మరియు %×ూ% రిజిస్టర్లు పరిశీలించారు. జనరల్ వార్డ్‌ను సందర్శించి రోగులతో మాట్లాడుతూ వైద్య సేవల నాణ్యతను పరిగణనలోకి తీసుకున్నారు. సీజనల్ వ్యాధుల నివారణకు గ్రామాల్లో జ్వర సర్వేలు నిర్వహించాలని, ప్రజల్లో అవగాహన కల్పించాలని వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందికి ఆదేశించారు. ఆసుపత్రికి అవసరమైన వసతులు, కాంపౌండ్ వాల్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలనీ, రోగులకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి వేణుగోపాల్, తహసీల్దార్ అశోక్, ఆత్మ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, గృహ నిర్మాణ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దళిత జర్నలిస్ట్ ఫోరం 10వ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ




సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 18: రేపు శుక్రవారం (సెప్టెంబర్ 19) హైదరాబాద్ రవీంద్రభారతిలో జరగబోయే దళిత జర్నలిస్ట్ ఫోరం 10వ రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర కార్మిక మరియు మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు కొండాపురం జగన్, గ్రేటర్ హైదరాబాద్ దళిత జర్నలిస్టు ఫోరం అధ్యక్షుడు శివకుమార్, ప్రధాన కార్యదర్శి మీసాల ఎల్లేష్, వార్త రాములు తదితర సీనియర్ నాయకులు పాల్గొని మహాసభల విజయవంతానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర మహాసభలు సాంఘిక న్యాయం, స్వరాజ్యం, సమానత్వం వంటి అంశాలపై చర్చలకు వేదికవుతాయన్నారు. అన్ని రంగాల్లో దళితుల ప్రతినిధిత్వాన్ని పెంపొందించేందుకు జర్నలిజం మాధ్యమంగా ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లే దిశగా ఈ మహాసభలు కీలకంగా నిలుస్తాయని వారు అభిప్రాయపడ్డారు.

## విద్యుత్ అధికారులకు వినతిపత్రం అందజేసిన

### అంబేడ్కర్ కాలనీ వాసులు



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 18సెప్టెంబర్: నారాయణఖేడ్ నియోజకవర్గంలో నిజాంపేట్ మండల పరిధిలోని ర్యలమడుగు గ్రామానికి అంబేడ్కర్ కాలనీ వాసులు గురువారం విద్యుత్ అధికారులు ఏఇ,ఏడీ వారికి మర్యాదపూర్వకంగా కలిసి ర్యలమడుగు గ్రామంలో ప్రతి సాయంత్రం నీరు రావడం జరుగుతుంది కానీ అంబేడ్కర్ కాలనీ నీరు రావడం లేదు ఎందుకు అంటే మా గ్రామానికి ప్రతి రోజూ సాయంత్రం పూట మాత్రమే రావడం జరుగుతుంది కానీ కొందరు సింగల్ పీస్ మోటర్ వాడడం వల్ల నీరు అనేది మా కాలనీకి రావడం లేదు అని గ్రామ పెద్దలు గ్రామస్థులు తెలిపిన మలి యధావిధిగా అలాగే చేస్తున్నారని దీనికి కరెంటు అధికారులు స్పందించి మా గ్రామానికి సాయంత్రం నీరు వచ్చే సమయంలో గంట విద్యుత్ ను నిలిపివేయాలని అంబేడ్కర్ కాలనీ వాసులు కోరుతూ వినతిపత్రం సమర్పించారు.

# షాపింగ్ కాంప్లెక్సులో అగ్నిప్రమాదం




కొత్తవలస సెప్టెంబర్ 18 (సందేశం టైమ్స్):తుమ్మికాపల్లి పరిధిలోని కొత్తవలస-ఎస్.కోట రోడ్డులో ఉన్న సాయిలక్ష్మి కాంప్లెక్సులో గల ఒక షాపులో అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో రూ.లక్ష విలువగల ఎలక్ట్రానిక్ ఉపకరణాలు దగ్ధమయ్యాయి. ఈ కాంప్లెక్సులోని ఎలక్ట్రానిక్ ఉపకరణాలు విక్రయించే దుకాణం నుంచి మంటలు రాగా, స్థానికులు గమనించి అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. వెంటనే అగ్నిమాపక సిబ్బంది వచ్చి, మంటలను అదుపు చేశారు. అప్పటికే షాపులోని నాలుగు రిఫ్రిజరేట ర్లు, 3 వాషింగ్ మిషన్లు కాలిపోయాయి. వీటి విలువ సుమారు లక్ష రూపాయలు ఉంటుందని అంచనా వేశారు. షార్టు సర్క్యూట్ కారణంగానే ప్రమాదం సంభవించి ఉంటుందని భావిస్తున్నారు.

# బార్లకు రెండో విడత లాటరీ



అమరావతి, సెప్టెంబర్ 18 (సందేశం టైమ్స్): ప్రభుత్వ బార్ పాలసీలో రెండో విడత లాటరీ ప్రక్రియ గురువారం నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎక్సైజ్ శాఖ ఏర్పాట్లు చేసింది. రెండో విడతలో 428 బార్లకు నోటిఫికేషన్ జారీచేశారు. దరఖాస్తులకు ఈనెల 14 వరకు గడువు ఇవ్వగా, ఆశించినన్ని రాకపోవడంతో గడువు పొడిగించారు. అయినప్పటికీ వంద బార్లకు కూడా 4 దరఖాస్తులు రాలేదు. నిబంధనల ప్రకారం 4 దరఖాస్తులు వస్తేనే లాటరీ తీస్తారు. బార్ పాలసీ నిబంధనలను సవరించాలని కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు సూచించారు. అందువల్లే ఈ మాత్రం దరఖాస్తులైనా వచ్చాయి. అప్పటి వరకు 30లోపే దరఖాస్తులు అందాయి. కాగా, బార్లకు సరఫరా చేసే మద్యంపై అదనంగా విధించిన ఏఆర్ఈటీ పన్ను తగ్గింపునకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ప్రస్తుతం 15శాతం ఏఆర్ఈటీ ఉండగా, దానిని 6శాతం చేయాలని ఆలోచన చేస్తోంది. మిగిలిన 9శాతం ఏఆర్ఈటీని షాపులకు సర్దుబాటు చేస్తుంది.

# ఆగని రౌడీషీటర్ల ఆగడాలు

సెప్టెంబర్ 18 (సందేశం టైమ్స్):నగరంలో రౌడీషీటర్ల ఆగడాలకు అడ్డుకట్టపడడం లేదు. పోలీసులు ఎన్ని హెచ్చరికలు చేసినా బేఖాతరు చేస్తున్నారు. తరచూ ఎక్కడో ఒకచోట దాడులు, హత్యాయత్నాలకు పాల్పడుతున్నారు. రౌడీషీటర్ల కదలికలపై నిఘా పెట్టాలని సీపీ ఆదేశించినా, స్టేషన్ స్థాయిలో అవి అమలు కావడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.భీమిలి మండలం తాటితూరు గ్రామానికి చెందిన రౌడీషీటర్ పతివాడ వినోద్ అలియాస్ కిట్టు తన స్నేహితులతో కలిసి సోమవారం రాత్రి చిట్టివలస సమీపంలోని ఒక హొటల్‌కు వెళ్లాడు. అక్కడ పుట్టినరోజు వేడుకలు జరుపుకునేందుకు వచ్చిన పవన్‌కుమార్ అనే యువకుడితో గొడవపడ్డాడు. తన స్నేహితులతో కలిసి పవన్‌కుమార్‌ను తీవ్రంగా కొట్టి, అనంతరం బైక్‌పై ఈడ్చుకుంటూ తీసుకువెళ్లాడు. ప్రాణాపాయ స్థితిలో పవన్‌కుమార్ ప్రస్తుతం ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. నగరంలో ఈ తరహా ఘటనలు ఇటీవల కాలంలో పెరిగిపోతున్నాయి. రౌడీషీటర్లపై ఉక్కుపాదం మోపుతామంటూ ఉన్నతాధికారులు చేస్తున్న హెచ్చరికలు ప్రకటలకే పరిమితం అవుతున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.రౌడీషీటర్ల కదలికలపై నిశితంగా నిఘా పెట్టాలని, ఉదయం ఏ సమయంలో ఇంటి నుంచి బయటకు వెళుతున్నారు, ఎవరిని కలుస్తున్నారు? ఎక్కడెక్కడకు వెళు తున్నారు?, ఏ పనిచేస్తున్నారనే దానితోపాటు నగరం విడిచివెళితే తక్షణం సమాచారం అందించే బాధ్యతను ఒక కానిస్టేబుల్‌కు



అప్పగించాలని సీపీ శంఖబ్రతబాగ్చి అన్ని స్టేషన్ల సీఐలను ఆదేశించారు. అలాగే ప్రతి ఆదివారం రౌడీషీటర్లను స్టేషన్‌కు పిలిచి పరేడ్ నిర్వహించడంతోపాటు కౌన్సెలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. అయితే కౌన్సెలింగ్‌కు కొంతమంది రౌడీషీటర్లు గైర్హాజరవుతున్నా వారిపై సీఐలు చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీనిని అలుసుగా తీసుకుని రౌడీషీటర్లలో కొందరు దందాలు, దౌర్జన్యాలు చేస్తున్నారు. సెటిల్‌మెంట్‌లలో తలదూర్చుతున్నారు. రౌడీషీటర్లు రాత్రి తొమ్మిది గంటలయ్యేసరికి ఇంటికి చేరకపోయినా, ఆ సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లినా...వారిపై నిఘా పెట్టిన కానిస్టేబుల్ అప్రమత్తమై ఉన్నతాధికారులకు సమాచారం అందించాలి. కానీ, ఇది ఎక్కడా జరగడం లేదు. దీనివల్ల రౌడీషీటర్లు అర్ధరాత్రిపూట నగరంలో విచ్చలవిడిగా తిరుగుతూ ఎదుటివారిపై దాడులకు పాల్పడుతున్నారు. ఇప్పటికైనా రౌడీషీటర్లపై సీపీ సీరియస్‌గా వ్యవహరించాల్సిన అవసరం ఉందని నగరవాసులు అంటున్నారు.

# భార్యను హింసించిన భర్త కోసం గాలింపు

**బాధితురాలిని విచారిస్తున్న దర్శి డీఎస్పీ లక్ష్మీనారాయణ, పొదిలి సీఐ వెంకటేశ్వర్లు**

**మూడు పోలీసు బృందాల ఏర్పాటు**

**%24 గంటల్లో పట్టుకుంటాం : సీఐ**

**నిందితుడికి సహకరించిన ఇద్దరు అదుపులోకి..**

**బాధితురాలి ఇంటికి వెళ్లి విచారించిన దర్శి డీఎస్పీ**



తర్లుపాడు/పొదిలి, సెప్టెంబర్ 18 (సందేశం టైమ్స్): తర్లుపాడు మండలం కలుజువ్వలపాడులో భార్యను కట్టేసి బెల్ట్‌తో బాదుతూ, కాళ్లతో తన్నుతూ క్రూరంగా హింసించిన భర్త కోసం పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు. మూడు బృందాలను రంగంలోకి దించారు. నిందితుడిని 24 గంటల్లో పట్టుకుంటామని పొదిలి సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఆయన పొదిలిలో విలేకరులతో మాట్లాడారు. నిందితుడికి సహకరించిన ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలిపారు. ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు దర్శి డీఎస్పీ లక్ష్మీనారాయణ, సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ బ్రహ్మనాయుడు మంగళవారం రాత్రి బాధితురాలు భాగ్యలక్ష్మి ఇంటికి వెళ్లి విచారించారు. దాడికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పిల్లలను ఓదార్చారు. భాగ్యలక్ష్మి భర్త బాలాజీ, ఆయన రెండో భార్య పద్మావతి పరారీలో ఉన్నారు. వారి కోసం పోలీసులు గాలిస్తున్నారు. బాధితురాలు ప్రస్తుతం మార్కాపురం జిల్లా వైద్యశాలలో చికిత్స పొందుతోంది.

# ఇద్దరు వైద్య విద్యార్థుల బలవన్మరణం

సెప్టెంబర్ 18 (సందేశం టైమ్స్):చదువులో తీవ్ర ఒత్తిడితో ఒకరు, బ్యాక్‌లాగ్స్ క్లియర్ చేయలేననే ఆందోళనలో మరొకరు...జిల్లాలో ఒకేరోజు ఇద్దరు వైద్య విద్యార్థులు బలవన్మరణానికి పాల్పడ్డారు. వివరాలిలా ఉన్నాయి. పంజాబ్ రాష్ట్రంలోని జలంధర్‌కు చెందిన విస్మాద్‌సింగ్ (20) నగరంలోని ఒక ప్రైవేటు కళాశాలలో ఎంబీబీఎస్ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. కళాశాల ప్రాంగణంలోని హాస్టల్ (ఆరో అంతస్థు)లో ఉంటున్నాడు. ఉదయం తాను ఉంటున్న అంతస్థు నుంచి పదో అంతస్థుకు వెళ్లి, అక్కడి నుంచి కిందకు దూకేశాడు. ఇది చూసిన సిబ్బంది వెంటనే కళాశాలకు చెందిన ఆస్పత్రికి తరలించారు. అయితే తలకు బలమైన గాయమవ్వడంతో అప్పటికే మృతిచెందాడు. చదువు ఒత్తిడి తట్టుకోలేక, లోకం విడిచి వెళ్లిపోవాలని నిర్ణయించుకున్నట్టు పంజాబీ భాషలో రాసిన లేఖ హాస్టల్‌లోని అతడి గదిలో లభించినట్టు ఎస్ఐ తెలిపారు. మృతుడి తండ్రి హిమాచల్‌ప్రదేశ్‌లో వైద్యుడిగా పనిచేస్తున్నారని, ఆయనకు సమాచారం అందించామని కళాశాల యాజమాన్యం తెలిపింది. దీనిపై కేసు నమోదు చేయనున్నట్టు ఎస్ఐ పేర్కొన్నారు. మెడికల్ కళాశాల విద్యార్థి బలవన్మరణం చెందడం చాలా బాధాకరమని కళాశాల ఆపరేషన్స్ హెడ్ డాక్టర్ భోగవల్లి కార్తీక్ పేర్కొన్నారు.

# ఫోటోల కలకలం..

# కుప్పకూలిన కాపురం.. ఏం జరిగిందంటే

ఏలూరు జిల్లా, సెప్టెంబర్ 18 (సందేశం టైమ్స్):జిల్లాలోని నూజివీడు మండలం మీర్జాపురం గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. గ్రామానికి చెందిన ఓ యువకుడు చేసిన నిర్వాకంతో ఓ వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా.. వివాహిత కాపురం కుప్పకూలింది. చివరకు సదరు యువకుడిని గ్రామస్థులు పట్టుకుని దేహశుద్ధి చేశారు. కానీ బలవన్మరణానికి పాల్పడిన వ్యక్తి పరిస్థితి మాత్రం విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇంతకీ ఏం జరిగిందంటే..గ్రామానికి చెందిన ఓ వివాహితను అదే గ్రామంలోని ఓ యువకుడు గత కొన్ని రోజులుగా ఫోన్లో అసభ్యకరమైన మెసేజ్లు పంపించి వేధిస్తున్నాడు. అయితే దీనిని వివాహిత పట్టించుకోలేదు. వివాహిత స్పందించకపోవడంతో రెచ్చిపోయిన సదరు యువకుడు ఆమె కాపురాన్ని కూల్చేపని చేశారు. మహిళ భర్తకు తమ పాత పరిచయపు ఫోటోలు పంపించి పైశాచిక ఆనందం పొందాడు యువకుడు సురేష్. ఫోన్లో ఫోటోలు చూసిన భర్త.. వివాహితను, ఇద్దరు పిల్లలను పుట్టింటి వద్ద దించి వెళ్ళిపోయాడు. ఈ ఉదంతం గ్రామంలో తెలియడంతో యువకుడు సురేష్‌ను వివాహిత కుటుంబసభ్యులు, బంధువులు స్తంభానికి కట్టేసి దేహశుద్ధి చేశారు. ఈ క్రమంలో ఇరు కుటుంబ సభ్యుల మధ్య ఘర్షణల నేపథ్యంలో గ్రామంలో ఉద్రిక్తత చోటు చేసుకుంది.ఇదిలా ఉండగా.. గ్రామంలో



కుమార్తె కాపురంపై వస్తున్న పలు ఆరోపణలతో అవమానం భరించలేక వివాహిత తండ్రి బెజవాడ శ్రీనివాసరావు పురుగులమందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. వెంటనే గమనించిన కుటుంబసభ్యులు అతడిని హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. అయితే తండ్రి శ్రీనివాసరావు ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈ క్రమంలో విషయం తెలుసుకున్న పోలీసులు గ్రామంలో ఎలాంటి సంఘటనలు జరుగకుండా ఉండేందుగా భారీగా మోహరించారు. మరోవైపు ఇరు సామాజిక వర్గాల మధ్య నెలకొన్న వివాదానికి కొందరు గ్రామ పార్టీ నాయకులు రాజకీయ రంగులు పులుమి రెచ్చగొడుతున్న పరిస్థితి. దీంతో ఏ క్షణంలో ఏం జరుగుతుందో అనే ఉత్కంఠ గ్రామస్థుల్లో నెలకొంది.

# చిత్తూరు పాత బస్టాండులో కమర్షియల్ కాంప్లెక్స్

చిత్తూరు అర్బన్, సెప్టెంబర్ 18 (సందేశం టైమ్స్): రెండే దశాబ్దాలుగా అనేక వివాదాలకు కేంద్ర బిందువుగా ఉన్న చిత్తూరు పాత బస్టాండు రూపు రేఖలు మారనున్నాయి. త్వరలో ఇక్కడ భారీ ఎత్తున కమర్షియల్ కాంప్లెక్సును నిర్మించనున్నారు. ఎమ్మెల్యే జగన్మోహన్ చొరవ తీసుకుని సీఎం చంద్రబాబుతో మాట్లాడి ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళుతున్నారు. ఈ క్రమంలో అమరావతి నుంచి వచ్చిన పబ్లిక్, ప్రైవేటు, పార్ట్‌నర్‌షిప(పీపీపీ) ప్రతినిధులు మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే జగన్మోహన్, కమిషనర్ నరసింహ ప్రసాద్‌తో చర్చలు జరిపారు.చిత్తూరు నడిబొడ్డున సుమారు ఒకటిన్నర ఎకరా స్థలంలో కాసు బ్రహ్మానంద రెడ్డి ప్రైవేటు బస్టాండు ఉంది. గతంలో ఆర్టీసీ బస్సులతో పాటు ప్రైవేటు బస్సులన్నీ ఇక్కడి నుంచే వెళ్లేవి. నగర జనాభాతో పాటు సర్వీసుల సంఖ్య



పెరగడంతో రెండు విడతల్లో కట్టమంచి చెరువు సమీపంలోకి ఆర్టీసీ, ప్రైవేటు బస్టాండులను మార్చారు. కొంతకాలం ప్రైవేటు బస్సులు ఇక్కడ ఆగినా.. చాలాకాలంగా ఈ ప్రాంతం ఖాళీగా ఉంది. ఎన్నికల సమయంలో చిత్తూరు పాత బస్టాండును అభివృద్ధి చేస్తానని ఇచ్చిన హామీని ఎమ్మెల్యే అమలు చేసేందుకు కృషి చేస్తున్నారు. ఈ క్రమంలోనే గెలిచిన తర్వాత అక్కడి కూరగాయల, పండ్ల మార్కెట్లను ఇతర ప్రాంతాలకు తరలించారు. ఆ ప్రాంతాన్ని మున్సిపాలిటీ స్వాధీనం చేసుకుంది.దీంతో పాటు హైరోడ్డు విస్తరణ పనులు కూడా జరుగుతున్నాయి. ఈ రెండూ పూర్తయితే చిత్తూరు నగర రూపురేఖలు మారనున్నాయి.

# వారం రోజులుగా రిజిస్ట్రేషన్లు బంద్

యాడికి సెప్టెంబర్ 18 (సందేశం టైమ్స్):యాడికి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో వారంరోజులుగా రిజిస్ట్రేషన్లు ఆగిపోయాయి. క్రయవిక్రయదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఎప్పుడు కిటకిటలాడే యాడికి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం.. వారం రోజులుగా బోసిపోయింది. వారం క్రితం వర్షం పడిన సమయంలో విద్యుత ఓల్టేజీ హెచ్చుతగ్గులతో బ్యాటరీలు, యూపీఎసలు చెడిపోయాయి. రిజిస్ట్రేషన ప్రక్రియలో విద్యుత నిరంతర సరఫరా అవసరం. అయితే విద్యుత సరఫరాలో అంతరాయం కలిగినప్పుడు .. యూపీఎసలు పని చేయకపోవడం వల్ల రిజిస్ట్రేషన్ల ప్రక్రియను అధికారులు పూర్తిగా నిలిపివేశారు. రెండు రోజులుగా యూపీఎస్ మరమ్మతులు చేపడుతున్నారు. దీనిపై యాడికి సబ్‌రిజిస్ట్రార్



జాఫర్ సాధిక్‌ను వివరణ కోరగా... ‘ విద్యుత హెచ్చుతగ్గులతో యూపీఎస్ పనిచేయడం లేదు. మరమ్మతులు చేయడానికి టెక్నీషియనను పిలిపించాం. ఎందుకు ఇలా జరిగిందో సమస్యను ఇంకా గుర్తించలేదు.

# ఫీజు కడితేనే సర్టిఫికెట్ ఉన్నత విద్యాసంస్థల అల్టిమేటం



సెప్టెంబర్ 18 (సందేశం టైమ్స్):నూజివీడు ట్రిపుల్ ఐటీలో ఇంజనీరింగ్ పూర్తిచేసిన ఓ విద్యార్థికి ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం వచ్చింది. కానీ, సర్టిఫికెట్లు క్యాంప్‌సలోనే ఉండిపోయాయి. ఫీజు కట్టలేదనే కారణంతో అధికారులు సర్టిఫికెట్లు నిలిపివేశారు. దీంతో ఆ విద్యార్థి ఉద్యోగం కోల్పోయే దుస్థితి ఏర్పడింది.విద్యార్థుల జీవితాలతో ఉన్నత విద్యాశాఖ ఆటలాడుతోంది. ఫీజు రీయింబర్స్‌మెంటు కింద ప్రభుత్వం సొమ్ము చెల్లించకపోవడంతో విద్యార్థులు తమ అమూల్యమైన అవకాశాలను కోల్పోతున్నారు. ప్రభుత్వ పరిధిలోని విశ్వవిద్యాలయాలు, విద్యాసంస్థలే ఫీజుల కోసం విద్యార్థులను ఇక్కట్ల పాల్జేస్తున్నాయి. 'ఫీజు కట్టు.. సర్టిఫికెట్ తీసుకో' నినాదంతో ఒత్తిడి పెంచుతున్నాయి. నాగార్జున, ఆర్జీయూకేటీ, ఎస్వీ యూనివర్సిటీలు సహా పలు ఉన్నత విద్యాసంస్థలు ఇదే అనుసరిస్తున్నాయి. దీంతో చదువు పూర్తయి ఉద్యోగాల వేటలో ఉన్నవారికి, ఇప్పటికే ఉద్యోగం వచ్చి సర్టిఫికెట్లు సమర్పించాల్సిన వారికి, మరింత ఉన్నత స్థాయి విద్యను అభ్యసించాలని అనుకున్నవారికి కూడా తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పోనీ ఆర్జీయూకేటీ, నాగార్జున, శ్రీవెంకటేశ్వర వర్సిటీల పరిధిలోని కాలేజీలు ప్రైవేటు విద్యా సంస్థలా అంటే కాదు. ప్రభుత్వ పరిధిలో ఉన్న కాలేజీలే. అయినప్పటికీ విద్యార్థులకు చుక్కలు చూపిస్తున్నాయి. ఓ వైపు ప్రభుత్వం ఆరు క్వార్టర్ల ఫీజులు బకాయిపెట్టింది.మరోవైపు ప్రభుత్వ పరిధిలోనే ఉన్న యూనివర్సిటీ కాలేజీలు ఫీజులు కట్టాలని డిమాండ్ చేస్తున్నాయి. దీంతో విద్యార్థులు అల్లాడిపోతున్నారు. నూజివీడు ట్రిపుల్ ఐటీ క్యాంప్‌సలో బీటెక్ పూర్తిచేసిన ఓ విద్యార్థి తనకు ప్రముఖ కంపెనీలో ఉద్యోగం వచ్చిందని, సర్టిఫికెట్లు ఇవ్వాలని వేడుకున్నాడు. కానీ, నూజివీడు ట్రిపుల్ ఐటీ క్యాంపస్ అధికారులు నిరాకరించారు. మొత్తం పెండింగ్ ఫీజు కట్టి తీసుకోవాలని స్పష్టం చేశారు. ఉద్యోగాలు సాధించిన కొందరు విద్యార్థులకు కూడా ఇదే అనుభవం ఎదురైంది. దీంతో వారు చేసేది లేక.. అప్పు చేసి ఫీజులు చెల్లించి సర్టిఫికెట్లు తీసుకున్నారు. ఇక, ఫీజులు చెల్లించే స్తోమత లేనివారు.. "మా గోడు వినిపించుకోండి." అంటూ అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. ప్రభుత్వం సకాలంలో ఫీజులు విడుదల చేయకపోవడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కూడా చెబుతున్నారు.ఫీజురీయింబర్స్‌మెంటు సొమ్ములో గత వైసీపీ ప్రభుత్వం మూడు క్వార్టర్ల ఫీజు పెండింగ్ పెట్టింది. ప్రస్తుత ప్రభుత్వం మరో 3 క్వార్టర్లు బకాయి పెట్టింది. మొత్తం 6 క్వార్టర్ల ఫీజులను విడుదల చేయాల్సి ఉంది. ఇది రూ.4,200 కోట్లుగా ఉంది. ఏళ్లు గడిచినా విడుదల చేయడం లేదు. దీంతో తమ భవిష్యత్తు కోసం విద్యార్థులే తమ ఫీజులు చెల్లించే పరిస్థితి ఏర్పడింది. గతంలో రీయింబర్స్‌మెంట్ సొమ్మును నేరుగా కాలేజీల ఖాతాలకు జమ చేసేవారు. జగన్ వచ్చాక జనం మెప్పుకోసం.. ఆ సొమ్మును విద్యార్థుల తల్లుల ఖాతాలకు జమచేయడం ప్రారంభించారు. అయినప్పటికీ ఆయన దిగిపోయే సమయానికి 3 క్వార్టర్ల సొమ్ము బకాయి పెట్టారు. అప్పటికే తల్లుల ఖాతాల్లో జమ చేసిన సొమ్మును కొందరు కాలేజీలకు చెల్లించలేదు. వైసీపీ పెండింగ్ పెట్టిన 3 క్వార్టర్ల సొమ్మును ఇప్పుడు కూడా తల్లుల ఖాతాల్లోనే జమ చేయాలి. దీంతో ఆ సొమ్మును తమకు చెల్లిస్తారో లేదో అన్న బెంగతో కాలేజీలు సర్టిఫికెట్లు ఇచ్చేందుకు ససేమిరా అంటున్నాయి. దీనికితోడు నేరుగా ప్రభుత్వం తమ ఖాతాల్లో వేసే సొమ్ము విషయంలోనూ మెలిక పెట్టి.. పెండింగ్‌లో ఉన్న బకాయిలు కూడా మీరే కట్టాలని వర్సిటీల అధికారులు విద్యార్థులపై ఒత్తిడి చేస్తున్నారు. ఒకట్రెండు క్వార్టర్ల ఫీజులైతే ఎలాగోలా కట్టగలమని, ఆరు క్వార్టర్ల ఫీజులు ఎక్కడి నుంచి తేవాలని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## మెప్మా.. ఇదేంటి చెప్మా..!



సెప్టెంబర్ 18 (సందేశం టైమ్స్):రుపతి మెప్మా (పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ)లో అవినీతి అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. కొంతమంది రిసోర్స్ పర్సన్లు (ఆర్పీలు) అక్రమంగా డ్వాక్రా సంఘాలు, పొదుపు గ్రూపుల ద్వారా నిధులను స్వాహా చేసినట్టు అధికారులు గుర్తించారు. ఈక్రమంలో నలుగురు ఆర్పీలను తప్పించారు. దీపికా సమాఖ్య ఆర్పీ నౌహీరా రూ93లక్షలు, తెలుగుతల్లి సమాఖ్య ఆర్పీ హేమలత రూ22లక్షలు, బాలాజీ సమాఖ్య ఆర్పీ భారతి 27.57లక్షలు స్వాహా చేయడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసులు నమోదయ్యాయి. లక్ష్మీపురానికి చెందిన మరో ఆర్పీ లత రూ.90 లక్షలు స్వాహా చేశారని ఏడాది క్రితం నిర్ధారించి తాత్కాలికంగా తప్పించారు. నగదు తిరిగి చెల్లించేలా ప్రామిసరీ నోటు రాయించుకున్నారు. అయితే ఇప్పటివరకు చెల్లించకపోవడంతో ఆమెపైనా కేసు నమోదు చేయించామని మెప్మా అధికారి కృష్ణవేణి తెలిపారు. నకిలీ రసీదులతో బ్యాంకులనుంచి నగదు డ్రా చేయడం, నకిలీ గ్రూపులు సృష్టించి అవినీతికి పాల్పడిన ఘటనలు పొదుపు సంఘాలను కుదిపేస్తున్నాయి. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో బోగస్ గ్రూపులతో రూ.కోట్ల అవినీతి జరిగినట్టు స్పష్టమవుతోంది. మెప్మాలోని కొందరు అధికారుల అండతో ఆర్పీలు రుణ దందాను ఇంకా కొనసాగిస్తున్నారనే ఆరోపణలున్నాయి. పనిలో పనిగా పొదుపు గ్రూపుల నుంచి దర్జాగా మామూళ్లు వసూలు చేస్తున్నారని సభ్యులు చెబుతున్నారు. అక్రమార్జనే ధ్యేయంగా బ్యాంకులను బురిడీ కొట్టించడంలో కొందరు ఆర్పీలు కీలకంగా వ్యవహరించారన్న విమర్శలున్నాయి. అలాంటి వారిపై చర్యలు లేకపోవడంతో మళ్లీ బోగస్ దందాకు తెరలేపారు.

## భార్యా బిడ్డతో సహా వ్యక్తి ఆత్మహత్యాయత్నం




సత్తెనపల్లి రూరల్ (పల్నాడు జిల్లా) సెప్టెంబర్ 18 (సందేశం టైమ్స్):అప్పుపెట్టిన చిచ్చు కుంటుబాన్ని చిన్నాభిన్నం చేసింది. దీంతో, వ్యవసాయ బావిలో దూకి తల్లీకొడుకు ఆత్మహత్య చేసుకున్న ఘటన పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం ఫణిదంలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం ఫణిదం గ్రామానికి చెందిన శ్రీనివాసరావు అదే గ్రామానికి చెందిన దాసరి వెంకటేశ్వర్లుకు ఆరు నెలల కిందట రూ.50వేలు అప్పుగా ఇచ్చాడు. రోజులు గడుస్తున్నా అప్పు తిరిగి ఇవ్వకపోవడంతో శ్రీనివాసరావు, ఆయన కుమారుడు వెంకటేష్ కలిసి రాత్రి వెంకటేశ్వర్లు ఇంటికి వెళ్లి గట్టిగా అడిగారు. ఈ క్రమంలో గొడవ జరగడంతో మనస్థాపానికి గురైన వెంకటేశ్వర్లు కొద్దిసేపటికి పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశారు. గమనించిన కుటుంబీకులు ఆయనను సత్తెనపల్లి ఏరియా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం గుంటూరులోని ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్)కు తరలించారు. దీంతో, భయపడిన శ్రీనివాసరావు భార్య రామనాథం పూర్ణకుమారి (42), ఆయన కుమారుడు వెంకటేష్ (25) కలిసి బుధవారం ఉదయం వారు కౌలుకు సాగు చేస్తున్న పొలం వద్దకెళ్లి పొలంలోని బావిలో దూకాలని నిర్ణయించుకున్నారు. అయితే బావిలో దూకడానికి భయపడిన శ్రీనివాసరావు ఇంటికెళ్లి పురుగు మందు తాగి, ఈ విషయాన్ని భార్య, కుమారుడికి చెప్పగా, వారిద్దరూ బావిలో దూకేశారు. అనంతరం శ్రీనివాసరావు నరసరావుపేట ప్రాంతంలోని పమిడిపాడులో ఉంటున్న తన కుమార్తె, అల్లుడుకు ఫోన్ చేసి జరిగిన విషయం చెప్పారు. దీంతో వారు వచ్చి శ్రీనివాసరావును సత్తెనపల్లి ప్రభుత్వాస్పత్రికి అనంతరం, మరో ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు పొలంలోని బావి వద్దకెళ్లి పూర్ణకుమారి, వెంకటేష్ మృతదేహాలను వెలికి తీయించి పోస్టుమార్టం నిమిత్తం సత్తెనపల్లి ఏరియా ఆస్పత్రికి తరలించారు. సత్తెనపల్లి రూరల్ సిఐ ఎంవి సుబ్బారావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## బాకీ తీర్చేస్తానని పిలిచి.. బావిలోకి తోసేసి!




గొల్లప్రోలు సెప్టెంబర్ 18 (సందేశం టైమ్స్): తీసుకున్న అప్పు తీర్చమన్నందుకు ఇద్దరిని హత్య చేయడమే గాక నూతిలో పడవేసి మరొకరిపై హత్యాయత్నానికి పాల్పడిన సంఘటన కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం తాటిపర్తిలో జరిగింది. ఈ సంఘటన బుధవారం పిఠాపురం నియోజకవర్గ వ్యాప్తంగా తీవ్ర సంచలనం కలిగించింది.తాటిపర్తి గ్రామానికి చెందిన రంపం గంగాధ ర్ అవసరాల నిమిత్తం తన బంధువులైన రంపం శ్రీను (51), తోరాటి సూరిబాబు (44), కుంపట్ల సూరిబాబు (36) వద్ద అప్పు తీసుకున్నాడు. అప్పు తీర్చకపోవడంతో గంగాధర్‌ను చెల్లించాల ని వారు ఒత్తిడి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రాత్రి 8గంటల సమయంలో రంపం శ్రీను, తోరాటి సూరిబాబుకు గంగాధర్ ఫోన్ చేసి అప్పు తీర్చేస్తానని, మాట్లాడే పని ఉందని పిలిచి పథకం ప్రకారం గ్రామ శివారుకు తీసుకువెళ్లాడు. అక్కడ పొలాల్లో ఉన్న బావి వద్దకు వెళ్లిన తర్వాత వారిద్దరిని నూతిలోకి తోసేసి హత్య చేశాడు. అనంతరం మరొక వ్యక్తి కుంపట్ల సూరిబాబుకు బాకీ ఇచ్చేస్తానని చెప్పి రమన్నాడు. గంగాధర్ సూరిబాబును తన మోటార్‌సైకిల్‌పై ఎక్కించుకుని తాటిపర్తి పుంతరోడ్డులోని సుద్దగడ్డ వాగు వద్దకు తీసుకువెళ్లి సెల్‌ఫోన్ పడిపోయిందని చెప్పి వెతుకుతున్న ట్టు నటించాడు. అదే సమయంలో సూరిబాబును చంపేందుకు ప్రయత్నించ గా తప్పించుకుని గొల్లప్రోలు పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని ఫిర్యాదు చేశాడు. కుంపట్ల సూరిబాబు ఫిర్యాదుపై పిఠాపురం సీఐ శ్రీనివాస్ కేసు నమో దు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కాకినాడ ఏ ఎస్పీ మనీష్ దేవరాజ్ పాటిల్ సంఘటనా స్థలా న్ని పరిశీలించారు. రంపం శ్రీను కౌలు రైతు కాగా అతడికి భార్య బేబీ, ముగ్గురు కుమారులు ఉన్నారు. తోరాటి సూరిబాబు కూలీ పని చేసుకుని జీవనం సాగిస్తు న్నాడు. అతనికి భార్య భవానీ, కుమారుడు, కు మార్తె ఉన్నారు.ఆపదలో ఉన్నాను, సొమ్ములు కావాలని చెప్పడంతో అప్పు ఇస్తే రం పం గంగాధర్ తమ వారి ప్రాణాలు తీశాడని తోరాటి సూరిబాబు, రంపం శ్రీను కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ సంఘటన తాటిపర్తి పరిసర గ్రామాల్లో సంచలనంగా మారింది. పథకం ప్రకారమే గంగాధర్ ఈ ఇద్దరిని హత్య చేసినట్టు చెప్తున్నారు. కాగా కేసు దర్యాప్తులో ఉందని, ఆర్థికపరమైన విషయాలే ఈ సంఘటనకు కారణమని ఏఎస్పీ తెలిపారు. సంఘటనా స్థలానికి వచ్చిన పోలీసు జాగిలాలు నిందితుడు రంపం గంగాధర్ ఇంటి వరకూ వెళ్లి ఆగాయి. అయితే నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం తెలిసింది.

## కరెంటు స్తంభాన్ని ఢీకొట్టిన బైక్ యువకుడి పరిస్థితి విషమం



చీరాల (బాపట్ల) : సెప్టెంబర్ 18 (సందేశం టైమ్స్): బైక్ అదుపుతప్పి కరెంటు స్తంభాన్ని ఢీకొట్టడంతో యువకులకు తీవ్రగాయాలవ్వగా, వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ ఘటన జాతీయ రహదారిలోని వేటపాలెం గాయత్రి రెస్టారెంట్ సమీపంలో జరిగింది. అందిన వివరాల మేరకు వేటపాలెం మండలం జబ్బార్ కాలనీకి చెందిన ఇద్దరు యువకులు బైక్ పై గ్రౌండ్లో వ్యాయామం చేసి ఇంటికి తిరిగి వెళ్లే క్రమంలో వాహనం వేగాన్ని నియంత్రించలేక ప్రమాదవశాత్తు అదుపుతప్పి రోడ్డు వెంబడి ఉన్న కరెంట్ స్తంభాన్ని వేగంగా ఢీకొట్టారు. ఈ ఘటనలో బైక్ నడుపుతున్న వ్యక్తి ముఖానికి తీవ్ర గాయాలై అపస్మారక స్థితిలోకి చేరుకున్నాడు. వెనక ఉన్న మరో వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. విషయం గమనించిన స్థానికులు వెంటనే 108 వాహనంకు సమాచారం అందించి చికిత్స నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మాకు న్యాయం చేయండి : రైతు ఆవేదన



నంధవరం (కర్నూలు) సెప్టెంబర్ 18 (సందేశం టైమ్స్):నాకు న్యాయం చేయాలంటు నందవరం మండల పరిధిలోని పెద్దకొత్తిలి గ్రామానికి చెందిన రైతు చాకలి లక్ష్మన్న ప్రభుత్వాన్ని కోరారు. ఆయన విలేకరులతో మాట్లాడారు. నాకు 70 మా తమ్ముడు మల్లేష్ కు 70 సెంట్లు పొలం ఉంది. గతంలో ప్రభుత్వం చిన్నకొత్తిలి గ్రామం నుండి పులచింత గ్రామానికి తాగునీటిని సరఫరా చేయడానికి పైప్లైన్ వేయడం జరిగింది. ఆ పైప్ లైన్ మా పొలం గుండా వెళ్ళింది. రెండు సంవత్సరాల క్రితం మా పొలం గుండా వెళ్ళిన పైపు లీక్ అయింది. ఇలా లీకు కావడం పైపుల నుంచి నీరు కారిపోతోంది. నీరు నిలవడం వలన అక్కడ పంట వేసుకోవడానికి , సేద్యం చేసుకోవడానికి, కనీసం నడవడానికి కూడా వీలు లేని విధంగా మారింది. మాకున్న 70 సెంట్లు పొలంలో సగం వరకు నీరు నిలిచింది. పైపెచ్చు ఈ సంవత్సరము కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము. లీకైన నీరు, నిరంతరం కురుస్తున్న వర్షాలకు పొలం బురద మయంగా మారింది. తేమ ఆరకపోవడంతో పత్తి పంటకు తెగులు వచ్చింది. సమస్యను పరిష్కరించాలని గత రెండు సంవత్సరాలుగా ఇరువర్గాల నాయకులను, అధికారులను వేడుకున్నాను. పొలాన్ని సందర్శించి సమస్యను రేపు పరిష్కరిస్తాం, ఎల్లుండి పరిష్కరిస్తామంటూ రెండు సంవత్సరాలైనా సమస్యను పరిష్కరించడం లేదని ఆయన ఆవేదన చెందారు. ఉన్నత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించి మాకు న్యాయం చేయాలని లక్ష్మన్న కోరారు.

# నడక నేర్చుకున్న రాహుల్



హైదరాబాద్ సిటీ: సెప్టెంబర్ 18 (సందేశం టైమ్స్): రాజస్థాన్‌లో రైలులో వెళ్తుండగా దుండగులు దాడి చేసి రైలులోని అత్యవసర ద్వారం నుంచి కిందకు విసిరేయడంతో రెండు కాళ్లు కోల్పోయిన వరంగల్ జిల్లా హన్మకొండ( దామెర మండలం నివాసి గుండెటి రాహుల్ కృత్రిమ కాళ్లతో చకచక అడుగులు వేస్తున్నారు. నిజాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ వైద్యులు కృత్రిమ అవయవాలు అమర్చారు. వారం రోజుల పాటు శిక్షణ ఇవ్వడంతో ఆ విద్యార్థి మునుపటి మాదిరిగానే నడుస్తున్నాడు. డవడం, కూర్చోవడం, సులభంగా ఉ ండే ఆధునిక కృత్రిక కాళ్లను అమర్చారు. నిమ్స్ డైరెక్టర్ నగరి బీరప్ప, తనకు సహకరించిన వైద్యులను కలిసి ఆ విద్యార్థి కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవలే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి, సహకారం అందించనందుకు కృతజ్ఞతలు తెలిపిన విషయం విదితమే. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.10 లక్షల విలువ చేసే ఈ అత్యాధునిక కృత్రిమ అవయవాలను పూర్తిగా ఉచితంగా అందించారు. రాహుల్ తన చదువులు కొనసాగించేందుకు, సాధారణ జీవితాన్ని గడపేందుకు ఎలాంటి ఇబ్బంది ఉండదని నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప వివరించారు. ఈ సందర్భంగా రాహుల్‌కు శస్త్రచికిత్స చేసిన ఆర్థోపెడిక్ వైద్య బృందాన్ని చంద్రశేఖర్, ఆసిఫ్, లలిత్, సందీపలను అభినందించారు.

# కేపీహెచ్‌బీ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ క్లోజ్..




హైదరాబాద్‌సిటీ: సెప్టెంబర్ 18 (సందేశం టైమ్స్): సైబరాబాద్ కమిషనరేట్‌లో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ అనేది కత్తిమీద సాములా ఉంటుంది. ఈ నేపథ్యంలో సైబరాబాద్ ట్రాఫిక్ విభాగంలో విస్తృతమైన మార్పులు చేసేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. ఇందులో భాగంగా కేపీహెచ్‌బీ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను మూసివేసేందుకు అధికారులు నిర్ణయించినట్లుగా తెలిసింది. కేపీహెచ్‌బీని కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో కలిపేందుకు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. %నిజానికి సైబరాబాద్ ఐటీ కారిడార్ గుండెకాయలాంటి మాదాపూర్, గచ్చిబౌలి, కొండాపూర్( ప్రాంతాలకు డైరెక్టు కనెక్టివిటీ ఉన్న ప్రాంతం కేపీహెచ్‌బీ. అక్కడ జనసాంద్రత, వాహనాల రద్దీ అధికంగా ఉంటుంది. ఈ నేపథ్యంలోనే ఉ న్నతాధికారులు మూడేళ్ల క్రితం కొత్తగా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేశారు. ట్రాపిక్ క్రమబద్ధీకరణలో భాగంగా కేపీహెచ్‌బీని మరింత విస్తరించాల్సిన అవసరం కూడా ఉంది. కానీ అధికారులు మాత్రం మూసివేయడానికి కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. సైబరాబాద్ కమిషనరేట్ విస్తృతంగా అభివృద్ధి చేందుతున్న నేపథ్యంలో కొల్లూరులో కొత్తగా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు కొద్దిరోజుల క్రితం అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. నేడో రేపో ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు రాగానే కొల్లూరు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. అంతేకాకుండా ప్రస్తుతం ఉన్న మేడ్చల్, ఆల్వాల్ పోలీస్ స్టేషన్ల పరిధిల్లో కొన్ని మార్పులు చేసి, ట్రాపిక్ క్రమబద్ధీకరణకు అనుగుణంగా విస్తృతంగా మార్పులు చేసేందుకు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం.

# వైద్య విద్యార్థులందరికీ రేబిస్ చికిత్సపై శిక్షణ



హైదరాబాద్, సెప్టెంబర్ 18 (సందేశం టైమ్స్): భారత్‌ను 2030 నాటికి రేబిస్ రహిత దేశంగా చేయడంపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా జాతీయ స్థాయి కార్యాచరణను సిద్ధం చేసిన ప్రభుత్వం వైద్య కళాశాలలకు కీలక బాధ్యతలు అప్పగించింది. వైద్య విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులందరికీ కుక్క కాటు నిర్వహణ, రేబిస్ చికిత్సపై శిక్షణ ఇవ్వాలని ఆదేశించింది. ఇందుకు సంబంధించి జాతీయ వైద్య కమిషన్(ఎన్‌ఎంసీ) వైద్య కళాశాలలకు ఇటీవల ఓ అడ్వయిజరీ పంపింది. విద్యార్థులకు రేబిస్ చికిత్సపై శిక్షణ ఇవ్వాలని, యాంటీ రేబిస్ టీకా, యాంటీ రేబిస్ సీరం బోధనాస్పత్రుల్లో నిత్యం అందుబాటులో ఉండేలా చూసుకోవాలని ఎన్‌ఎంసీ సూచించింది. అలాగే, ప్రతీ వైద్య కళాశాల కుక్క కాటు కేసులపై ఓ రిజిస్టర్‌ను నిర్వహించాలని, రేబిస్ అనుమానిత కేసులను రాష్ట్ర ఆరోగ్యశాఖ నోడల్ అధికారికి తెలియజేయాలని పేర్కొంది.

# వినూత్నంగా విద్యా బోధన

## పిల్లలకు అర్థమయ్యేలా పాఠాలు
## మెదక్ జిల్లా ఆద్మాపూర్ ప్రాథమిక పాఠశాల గణితం టీచర్ ప్రత్యేకత
## ఆయన యూట్యూబ్ చానల్‌కు దేశ విదేశాల్లో విస్తృత ఆదరణ





నర్సాపూర్ సెప్టెంబర్ 18 (సందేశం టైమ్స్):విద్యార్థులు సులభంగానేకాకుండా ఆసక్తితో పాఠాలను నేర్చుకునేలా వినూత్నరీతిలో బోధిస్తూ తన ప్రత్యేకతను చాటుకుంటున్నారు మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం ఆద్మాపూర్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న గణితం మాస్టారు రవిరాజ్. పాఠాలను ఆటల మేళవింపుతో నేర్చుకునేందుకు వీలుగా బోర్డ్ గేమ్స్, పజిల్స్‌ను ఆయన ప్రవేశపెట్టారు. వీటితో విద్యార్థుల్లో పాఠాల పట్ల ఆసక్తి పెరుగుతూ సులభంగా నేర్చుకుంటున్నారు. విద్యార్థులకు పాఠాలు అర్థమయ్యేందుకు దోహదపడే పరికరాలను ఆయన సొంత డబ్బుతో కొనుగోలు చేశారు. రవిరాజ్ వినూత్న బోధనకు ఆకర్షితులై ఆద్మాపూర్ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. గతేడాది పాఠశాలలో 53 మంది విద్యార్థులు ఉండగా.. ఇప్పుడు 73కు చేరింది. ఇంతకు ముందు పాఠశాలకు హాజరయ్యే విద్యార్థుల సంఖ్య 45 శాతం ఉంటే.. రవి రాజ్ బోధన విధానంతో విద్యార్థుల్లో ఆసక్తి పెరిగి హాజరు శాతం ఏకంగా 95 శాతానికి ఎగబాకింది. ఆయన వినూత్న బోధనకు గుర్తింపుగా సెప్టెంబరు 5న రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్నారు. కాగా రవిరాజ్ ప్రారంభించిన యూట్యూబ్ చానల్ ఎల్లలుదాటుతోంది. కొవిడ్ లాక్‌డౌన్ సమయంలో 'రవిరాజ్ మాస్టర్' పేరుతో ఆయన యూట్యూబ్ చానల్ ప్రారంభించారు. విద్యార్థులు సులభంగా గణితం బేసిక్స్‌ను అర్థం చేసుకునేలా తనదైన శైలీలో వీడియోలను పోస్ట్ చేయడం మొదలెట్టారు. ఈ చానల్‌లో 1,600కు పైగా వీడియోలున్నాయి. ఇప్పుడు ఈ చానల్‌కు 2మిలియన్లకుపైగా సబ్‌స్క్రైబర్లున్నారు. 20 కోట్లకు పైగా వ్యూస్ లభించాయి. ఆయన పాఠాలకు విద్యార్థుల నుంచి ప్రశంసలు లభిస్తున్నాయి.విద్యార్థులు ఆసక్తిగా నేర్చుకోవాలనే ఉద్దేశంతో పాఠశాలలో వినూత్న రీతిలో బోధన చేస్తున్నా. పాఠ్యాంశాల బోధనేకాకుండా అవసరమయ్యే పరికరాలు సొంత ఖర్చుతో కొని వాటిని ప్రత్యక్షంగా విద్యార్థులకు చూపుతున్నా. కొవిడ్ సమయంలో ఇంటి వద్దనే ఉన్న విద్యార్థులకు విద్యను అందించేందుకు యూట్యూబ్ చానల్ ప్రారంభించాను. ఇప్పుడు లక్షలాది మంది నా వీడియోలు చూస్తున్నందుకు సంతోషంగా ఉంది. నా వీడియోలను మానిటైజ్ చేసుకోలేదు. నా వీడియోలను సామాజిక సేవగానే తప్ప ఆదాయ వనరుగా చూడటం లేదు.

# సైబర్ నేరగాళ్ల వేధింపులు..ప్రాణాలు కోల్పోయిన విశ్రాంత వైద్యురాలు


## డిజిటల్ అరెస్టు పేరిట బెదిరించి రూ.6.6 లక్షల కొట్టేశారు
## వేదనకు గురై గుండెపోటుతో మరణించిన విశ్రాంత డాక్టర్



హైదరాబాద్‌సిటీ, సెప్టెంబర్ 18 (సందేశం టైమ్స్): సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడిన ఓ విశ్రాంత వైద్యురాలు.. సొమ్ములు పోగొట్టుకోవడమేగాక ప్రాణాలు కూడా కోల్పోయారు. హైదరాబాద్‌లోని మలక్‌పేటకు చెందిన 76 ఏళ్ల విశ్రాంత వైద్యురాలు ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. ఆమె ఫోన్‌ను పరిశీలిస్తున్న సమయంలో కుటుంబ సభ్యులు కొన్ని విషయాలు గుర్తించారు. మృతురాలితో కొందరు గుర్తుతెలియని వ్యక్తులు వీడియోకాల్స్ చాలాసార్లు మాట్లాడారు. ఆమె తన ఖాతాల నుంచి వారు చెప్పిన బ్యాంకు ఖాతాకు 6.6 లక్షలు బదిలీ చేశారు. సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కి డబ్బులు పోగొట్టుకొని, ఎవరికీ చెప్పుకోలేక మానసిక వేదనకు గురైనట్లు కుటుంబ సభ్యులు గుర్తించారు. ఆ వేదనతోనే గుండెపోటు వచ్చి ఉంటుందని అనుమానించారు. వెంటనే సిటీ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతురాలి ఫోన్‌లో కాల్‌డేటా, డబ్బు బదిలీ చేసిన బ్యాంకు ఖాతాల ఆధారంగా సైబర్ నేరగాళ్ల వేధింపుల వల్లనే బాధితురాలు మృతి చెంది ఉంటారని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సైబర్ 6.6లక్షలు కొల్లగొట్టినట్లు నిర్ధారణకు వచ్చారు.

# ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్‌ల.. పరపతి పెంచేందుకే కొత్త డిస్కమ్!

## పూర్తిగా వాణిజ్య కార్యకలాపాలకే పాత డిస్కమ్‌లు
## కొత్త డిస్కమ్‌కు 28.90 లక్షల కనెక్షన్ల బదలాయింపు
## రూ.71,964 కోట్ల అప్పులు, బాకీలు, కరెంట్ కొనుగోళ్ల బకాయిలు కూడా..



సెప్టెంబర్ 18 (సందేశం టైమ్స్):రాష్ట్రంలోని విద్యుత్ పంపిణీ సంస్థలైన ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్‌ల పరపతి పెంచడానికే కొత్త డిస్కమ్ పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. కరెంట్ కొనుగోళ్ల రూపేణా భారీగా పేరుకుపోయిన బకాయిలు, కరెంట్ సరఫరా చేసినా వివిధ ప్రభుత్వ శాఖల నుంచి వసూలు చేసుకోలేని మొండి బకాయిలు, రోజురోజుకూ పెరుగుతున్న అప్పులు పాత డిస్కమ్‌లకు భారంగా మారాయి. ఈ నేపథ్యంలో కొత్త డిస్కమ్ ఏర్పాటు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని, ప్రభుత్వ పథకాల కోసమే దీనిని ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించగా.. ఆ మేరకు కొత్త డిస్కమ్‌కు రూపునిచ్చే పనిలో ఇంధన శాఖ నిమగ్నమైంది. ఇప్పటికే రెండు దఫాలుగా సీఎం రేవంత్‌రెడ్డి వద్ద సమావేశాలు జరగ్గా.. రానున్న అక్టోబరులో మరోమారు ఈ అంశంపై సీఎం సమీక్షించనున్నారు. ఆ తర్వాత మంత్రివర్గంలో చర్చించిన అనంతరం కొత్త డిస్కమ్‌ను ఏర్పాటు చేస్తారు. ఈ క్రమంలో డిస్కమ్‌కు అవసరమైన లైసెన్సును ప్రభుత్వం పొందనుంది. ఇక ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్‌ను పూర్తిగా వాణిజ్య కార్యకలాపాలకే పరిమితం చేయనున్నారు. కొత్తగా ఏర్పాటు చేయనున్న డిస్కమ్‌కు రెండు డిస్కమ్‌ల పరిధిలో ఉన్న 28,90,686 కనెక్షన్లను బదలాయించనున్నారు. వీటిలో వ్యవసాయ రంగానికి 24 గంటల పాటు కరెంట్ ఇస్తున్న 28,89,921 పంపుసెట్లతో పాటు కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి, సీతారామ ఎత్తిపోతల పథకాల పంపులకు సంబంధించిన 429 కనెక్షన్లు, హైదరాబాద్ మెట్రోవాటర్ సప్లై సీవరేజీ బోర్డు(వాటర్ బోర్డు)కు చెందిన 60 కనెక్షన్లు, గ్రామీణ తాగునీటి సరఫరా వ్యవస్థ(ఆర్‌డబ్ల్యూఎస్- మిషన్ భగీరథ)కు సంబంధించి 276 కనెక్షన్లు కొత్త డిస్కమ్ పరిధిలోకి రానున్నాయి. ఈ కనెక్షన్లకు విద్యుత్‌ను సరఫరా చేసే పంపిణీ ట్రాన్స్‌ఫార్మర్లు(డీటీఆర్)లకు స్మార్ట్ మీటర్లు బిగించనున్నారు. అన్ని డీటీఆర్‌ల నుంచి ఎంత విద్యుత్ సరఫరా అవుతుందనే సమాచారం ఆన్‌లైన్‌లోనే రికార్డు కానుంది.

# రాష్ట్రంలో మరో కొత్త పార్టీ




హైదరాబాద్ సిటీ, సెప్టెంబర్ 18 (సందేశం టైమ్స్): తెలంగాణలో మరో రాజకీయ పార్టీ ఏర్పాటైంది. బీసీ రిజర్వేషన్లు, రాజ్యాధికారం లక్ష్యంగా కొత్త పార్టీని ఏర్పాటు చేస్తానని ఇటీవల ప్రకటించిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న.. హొటల్ తాజ్ కృష్ణ వేదికగా కొత్త పార్టీని ప్రకటించారు. పార్టీ పేరును తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్‌పీ)గా ప్రకటించిన ఆయన పార్టీ లక్ష్యాలను వెల్లడించారు. బీసీల ఆత్మగౌరవమే ప్రధాన అజెండాగా టీఆర్‌పీని స్థాపిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణ గడ్డ మీద మెజారిటీ సంఖ్యలో ఉన్న బీసీలు తమకు ఒక రాజకీయ పార్టీని కోరుకుంటున్నారన్నారు. ఈ రోజు చాలా మంచిరోజు కావడంతో కొత్త పార్టీని ఏర్పాటు చేశామని చెప్పారు. రాష్ట్రంలో బీసీలు బీజేపీ, బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలను బీఫాంలు అడుక్కునే పరిస్థితి ఈ రోజుతో ముగిసిందన్నారు. రేపటి నుంచి బీసీల ఆత్మగౌరవ జెండా రెపరెపలాడుతుందని పేర్కొన్నారు. సెప్టెంబరు 17కి ఎంతో గొప్ప చరిత్ర ఉందన్నారు. తమిళనాడుకు చెందిన పెరియార్, విశ్వకర్మల జయంతినాడే కొత్త పార్టీని ప్రకటిస్తున్నట్లు చెప్పారు. ఈ రోజును బీసీల తలరాత మార్చే రోజుగా భావిస్తున్నానని పేర్కొన్నారు. పార్టీ అంటే పాన్ డబ్బా కాదని, బీసీల రాజ్యాధికారం కోసం పార్టీ పెడుతున్నామని చెప్పారు. దీని కోసం అందరూ కలిసి రావాలని కోరారు. తాను ఎమ్మెల్సీగా ఏమీ చేయలేదని ఎవరైనా చెబితే తాను రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. బీసీల కోసం పోరాడుతున్నానని అంటేనే ఎమ్మెల్సీగా ఉంటానన్నారు.




# క్రీడావార్తలు




## మ్యాచ్ రెఫరీ యాండీ పైక్రాఫ్ట్ క్షమాపణ చెప్పారు: పీసీబీ



ఇంటర్నెట్ డెస్క్: హ్యాండ్ షేక్ కాంట్రవర్సీలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ వివాదానికి కేంద్రంగా ఉన్న మ్యాచ్ రెఫరీ యాండీ పైక్రాఫ్ట్ తమకు క్షమాపణ చెప్పారని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు తాజాగా పేర్కొంది. తమ మేనేజర్‌కు, పాక్ క్రికెట్ కెప్టెన్ సల్మాన్‌కు పైక్రాఫ్ట్ సారీ చెప్పారని వెల్లడించింది %'యాండీ పైక్రాఫ్ట్ చర్యలను పాక్ తీవ్రంగా పరిగణించింది. అయితే, నాటి ఘటనలు విచారకరమని పైక్రాఫ్ట్ తెలిపారు. క్షమాపణలు చెప్పారు. సమాచారం ఇచ్చిపుచ్చుకొనే క్రమంలో పొరపాటు జరిగిందని అన్నారు. ఈ విషయంలో ఎంక్వైరీ జరిపేందుకు ఐసీసీ సంసిద్ధత వ్యక్తం చేసింది' అని పీసీబీ పేర్కొంది %అయితే, ఈ క్షమాపణ వెనక ఓ ట్విస్ట్ ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. సమాచారం ఇచ్చిపుచ్చుకోవడంలో లోపం జరిగినందుకు మాత్రమే పైక్రాఫ్ట్ క్షమాపణ చెప్పినట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. పైక్రాఫ్ట్ తప్పు చేసినట్టు పీసీబీ మరిన్ని ఆధారాలు చూపించగలిగితేనే తాము విచారణ ప్రారంభిస్తామని ఐసీసీ చెప్పినట్టు తెలిసిందిపాక్ జట్టుతో టీమిండియా క్రికెటర్లు చేయి కలిపేందుకు సుముఖంగా లేరన్న విషయాన్ని పైక్రాఫ్ట్ పాక్ జట్టుకు చేరవేసినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఇక సెప్టెంబర్ 14 మ్యాచ్ టాస్ సమయంలో భారత్, పాక్ జట్ల కెప్టెన్లు పరస్పరం కరచాలనం చేయని విషయం తెలిసిందే. తాము సరైన నిర్ణయమే తీసుకున్నామని భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఇటీవల స్పష్టం చేశారు. పహల్గాం బాధితులకు సంఘీభావం తెలిపిన ఆయన.. మ్యాచ్లో విజయాన్ని వారికి అంకితమిస్తున్నట్టు కూడా పేర్కొన్నారు.ఇక ఈ వివాదానికి కేంద్రంగా ఉన్న పైక్రాఫ్ట్‌ను తొలగించాలని పీసీబీ పట్టుబట్టింది. ఐసీసీకి లేఖ కూడా రాసింది. కానీ ఐసీసీకి ఇందుకు నిరాకరించినట్టు వార్తలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో పీసీబీ తాజా ప్రకటన ఆసక్తికరంగా మారింది. ఈ వివాదానికి ఇక్కడితో ముగింపు పడ్డట్టేనన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి.

## దుబాయ్‌లో పాక్ ఆటగాళ్ల హైడ్రామా




దుబాయ్: యూఏఈతో తమ ఆఖరి లీగ్ మ్యాచ్ ఆడే విషయంలో పాకిస్థాన్ హైడ్రామా సృష్టించింది. టోర్నీని బహిష్కరిస్తామన్నట్టుగా హెటల్‌కే పరిమితమైన పాక్ జట్టు.. ఆ తర్వాత బెట్టు వీడింది. 'హ్యాండ్ షేక్' వివాదంలో మ్యాచ్ రెఫరీ ఆండీ ప్రైకాఫ్టను బాధ్యతల నుంచి తప్పించాలని కోరుతున్న పాక్.. మరోసారి ఐసీసీకి మెయిల్ చేసింది. కానీ, పాక్ డిమాండ్‌ను ఐసీసీ రెండోసారి తిరస్కరించింది. ఈ నేపథ్యంలో నిర్ణీత సమయంలో హెటల్ నుంచి పాక్ జట్టు స్టేడియానికి బయలుదేరకుండా బెదిరింపు ధోరణికి దిగడంతో సస్పెన్స్ నెలకొంది.దీంతో యూఏఈతో మ్యాచ్‌ను పాక్ బహిష్కరించనుందన్న వార్తలు వెలువడ్డాయి. అయితే, పాక్ బోర్డు (పీసీబీ) చైర్మన్ మొహిసిన్ నఖ్వీతో కాన్ఫరెన్స్ కాల్‌లో మాట్లాడిన ఐసీసీ సీఈవో సంజోగ్ గుప్తా.. మ్యాచ్ రెఫరీగా పైక్రాఫ్ట్ కొనసాగుతాడని మరోసారి స్పష్టం చేశాడు. అతడు ఎలాంటి నిబంధనలు ఉల్లంఘించలేదని గుర్తు చేశాడు. అంతేకాకుండా పైక్రాఫ్టను కూడా హెడ్ క్వార్టర్స్‌కు పిలిపించిన ఐసీసీ.. అతని విషయంలో పూర్తిగా విచారణ చేసినట్టు రాతపూర్వకంగా పీసీబీకి తెలియజేసింది. ఈ క్రమంలో పలుమార్లు నఖ్వీతో మంతనాలు జరిపిన పాక్ జట్టు చివరకు స్టేడియానికి చేరుకొంది. దీంతో మ్యాచ్ గంట ఆలస్యంగా మొదలైంది. మరోవైపు భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో చోటు చేసుకొన్న పరిణామాలపై పాక్ మేనేజర్‌ను పైక్రాఫ్ట్ క్షమాపణలు కోరినట్టు పీసీబీ ఎక్స్‌లో పోస్టు చేసింది. కాగా, మ్యాచ్‌ను బహిష్కరిస్తే భారీ జరిమానాలు తప్పవన్న భయంతోనే పాక్ దారికొచ్చినట్టు తెలుస్తోంది.

## జావెలిన్ త్రోలో ఫైనల్ చేరిన భారత్ పాక్ స్టార్లు




టోక్యో: క్రికెట్‌లో ఇండో-పాక్ పోరు ఎంత మజానో.. అథ్లెటిక్స్‌లో భారత జావెలిన్ స్టార్ నీరజ్ చోప్రా, పాకిస్థాన్‌కు చెందిన అర్షద్ నదీమ్ మధ్య పోటీ అంతే ఆసక్తికరం. జావెలిన్ త్రోలో వీరిద్దరు తలపడుతున్నారంటే రెండు దేశాల అథ్లెటిక్స్ ప్రేమికులేకాదు..విశ్వవ్యాప్త ఫ్యాన్స్ ఉత్కంఠగా ఎదురు చూస్తారు. అలాంటి నీరజ్-నదీమ్ మరోసారి ఢీ అంటే ఢీ అనబోతున్నారు. గురువారం జరిగే ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్స్ ఫైనల్లో వీరిద్దరూ అమీతుమీ తేల్చుకోనున్నారు. బుధవారం జరిగిన జావెలిన్ త్రో క్వాలిఫికేషన్స్‌లో డిఫెండింగ్ చాంప్ నీరజ్, నదీమ్ భిన్నమైన ప్రదర్శన చేశారు. గ్రూప్ 'ఎ' నుంచి తలపడిన నీరజ్.. ఫైనల్ మార్క్ 84.50 మీ. దూరాన్ని మొదటి యత్నంలోనే (84.85 మీ.తో) చేరుకున్నాడు. గ్రూపులో చోప్రా మూడో, ఓవరాల్‌గా ఆరో స్థానంలో నిలిచాడు. మరోవైపు అర్షద్ గ్రూప్ 'బి'లో ఉత్కంఠ పరిస్థితులు ఎదుర్కొన్నాడు. మొదటి రెండు యత్నాలలో (76.99మీ.), (74.17మీ.) విఫలమైన అతడు మూడో ఆఖరి త్రోలో 85.25మీ. ఈటెను విసిరాడు. కానీ గ్రూప్ 'బి'లో నాలుగో ఆటోమేటిక్ క్వాలిఫయర్‌గా ఫైనల్లో స్థానం దక్కించుకుని ఊపిరి పీల్చుకున్నాడు. 84.50 మీ. దూరాన్ని అందుకున్నవారు లేదా అత్యుత్తమ ప్రదర్శన చేసిన 12 మంది ఫైనల్లో తలపడతారు.సచిన్ యాదవ్ కూడా: మరో భారత త్రోయర్ సచిన్ యాదవ్ 83.67 మీ. దూరంతో ఓవరాల్‌గా 10వ స్థానంలో నిలిచి ఫైనల్‌కు క్వాలిఫై అయ్యాడు. మరో ఇద్దరు భారత త్రోయర్లు రోహిత్ 28వ, యశ్వీర్ 30వ స్థానాల్లో నిలిచి ఫైన ల్‌కు ముందే నిష్క్రమించారు. క్వాలిఫకేషన్స్‌లో ఓవరాల్‌గా అండర్సన్ పీటర్స్ (89.53 మీ.) అగ్రస్థానం, జులియన్ వెబర్ (87.21 మీ) రెండో స్థానంలో నిలిచారు.పురుషుల ట్రిపుల్ జంప్‌లో భారత అథ్లెట్ అబ్దుల్లా అబూబాకర్ (16.33మీ.), ప్రవీణ్ చిత్రవేల్ (16.74మీ.) ఫైనల్‌కు చేరడంలో విఫలమయ్యారు.

## ప్రీక్వార్టర్స్‌కు సాత్విక్ జోడీ




షెన్‌జెన్ (చైనా): డబుల్స్ స్టార్ జోడీ సాత్విక్ సాయిరాజ్/చిరాగ్ షెట్టి చైనా మాస్టర్స్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో ముందంజ వేసింది. బుధవారం ఇక్కడ జరిగిన పురుషుల డబుల్స్ పోరులో సాత్విక్ జంట 24-22, 21-13తో మలేసియా ద్వయం జునైది ఆరిఫ/రాయ్ కింగ్ యాప్‌ను ఓడించి ప్రీక్వార్టర్స్‌లో ప్రవేశించింది. కాగా, సింగిల్స్‌లో భారత స్టార్ లక్ష్యసేన్‌కు ఆదిలోనే చుక్కెదురైంది. లక్ష్య 11-21, 10-21తో ఫ్రాన్స్ షట్లర్ తోమా జూనియర్ పొపోవ్ చేతిలో ఓడి తొలిరౌండ్లోనే వెనుదిరిగాడు. ఇక, మిక్స్‌డ్ డబుల్స్‌లో ధ్రువ్ కపిల/తనీషా, మహిళల డబుల్స్‌లో రీతూపర్ణ / శ్వేతాపర్ణ జోడీలు మొదటి రౌండ్లోనే ఓడారు.

## మంధాన శతక మోత




ముల్లన్‌పూర్ (పంజాబ్): డాషింగ్ ఓపెనర్ స్మృతీ మంధాన (91 బంతుల్లో 14 ఫోర్లు, 4 సిక్స్‌లతో 117) సెంచరీతోపాటు బౌలర్లు రాణించడంతో.. ఆస్ట్రేలియాతో మూడు వన్డేల సిరీసను భారత్ 1-1తో సమం చేసింది. బుధవారం జరిగిన రెండో వన్డేలో భారత మహిళల జట్టు 102 పరుగుల తేడాతో గెలిచింది. తద్వారా 2007 తర్వాత స్వదేశంలో తొలిసారి కంగారూలపై భారత్ జయకేతనం ఎగురువేసింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన భారత్ 49.5 ఓవర్లలో 292 పరుగులకు ఆలౌటైంది. దీప్తి శర్మ (40), రిచా ఘోష్ (29), ప్రతీక రావల్ (25) ఫర్వాలేదనిపించగా.. చివర్లో స్నేహ్ రాణా (24) రాణించింది. ఓపెనర్లు ప్రతీక, మంధాన తొలి వికెట్‌కు 70 పరుగులు జోడించారు. హర్లీన్ డియోల్ (10), కెప్టెన్ హర్మన్‌ప్రీత్ (17) విఫలమయ్యారు. డార్సీ బ్రౌన్ 3 వికెట్లు పడగొట్టింది. ఛేదనలో ఆసీస్ 40.5 ఓవర్లలో 190 పరుగులకే కుప్పకూలింది. సదర్లాండ్ (45), ఎలీస్ పెర్రీ (44) టాప్ స్కోరర్లు. క్రాంతి గౌడ్ మూడు, దీప్తి రెండు వికెట్లు పడగొట్టారు. ఆసీసపై భారత్‌కు ఇదే అత్యధిక స్కోరు. మంధాన 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచింది. ఇరుజట్ల మధ్య సిరీస్ నిర్ణాయక మూడో, ఆఖరి మ్యాచ్ శనివారం జరగనుంది.భారత్: 49.5 ఓవర్లలో 292 ఆలౌట్ (మంధాన 117, దీప్తి శర్మ 40బీ బ్రౌన్ 3/42).ఆస్ట్రేలియా: 40.5 ఓవర్లలో 190 ఆలౌట్ (సదర్లాండ్ 45, పెర్రీ 44బీ క్రాంతి 3/28).1వంద అంతకుపైగా పరుగుల తేడాతో

## కాంస్య పోరుకు అంతిమ్




జగ్రెబ్ (క్రొయేషియా): వరల్డ్ రెజ్లింగ్ చాంపియన్‌షిప్స్‌లో భారత అమ్మాయి అంతిమ్ పంగల్ కాంస్యం కోసం తలపడనుంది. మంగళవారం జరిగిన మహిళల 53 కిలోల విభాగం సెమీస్‌లో అంతిమ్ 3-5తో ఒలింపిక్ రజత పతక విజేత లూసియా యపజ్ గుజ్‌మన్ (ఈక్వెడార్) చేతిలో ఓడింది. దీంతో కాంస్యం పోరులో అంతిమ్ అదృష్టం పరీక్షించుకోనుంది. 62 కిలోల్లో మనీషా భన్వల్.. ఓక్ జు కిమ్ (ఉత్తర కొరియా) చేతిలో ఓటమి పాలైంది. ల

## చచ్చీ చెడీ సూపర్- 4కు పాకిస్థాన్




దుబాయ్: ఆసియా కప్‌లో పాకిస్థాన్ జట్టు సూపర్-4లో ప్రవేశించింది. గ్రూప్-ఎలో భాగంగా బుధవారం జరిగిన మ్యాచ్‌లో 41 పరుగులతో యూఏఈని ఓడించింది. తొలుత పాకిస్థాన్ 20 ఓవర్లలో 146/9 స్కోరు చేసింది. ఫఖర్ జమాన్ (50) హాఫ్ సెంచరీ చేశాడు. కెప్టెన్ సల్మాన్ ఆఘా (20)తో కలిసి జమాన్ మూడో వికెట్‌కు కీలకమైన 61 పరుగులు జోడించాడు. చివర్లో షహీన్ షా అఫ్రిది (29 నాటౌట్) ధనాధన్ బ్యాటింగ్‌తో పాకిస్థాన్ పోరాడే స్కోరు చేసింది. ఛేదనలో యూఏఈ 17.4 ఓవర్లలో 104 పరుగులకు ఆలౌటైంది. రాహుల్ చోప్రా (35), ధ్రువ్ పరాశర్ (20) మాత్రమే రాణించారు. షహీన్ షా అఫ్రిది, అబ్రార్, రౌఫ్ తలా రెండేసి వికెట్లు తీశారు. ఈ గెలుపుతో పాకిస్థాన్ పాయింట్ల పట్టికలో గ్రూప్-ఎ నుంచి రెండో స్థానంలో నిలిచింది. దరిమిలా సూపర్-4కు క్వాలిఫై అయ్యింది. ఈ గ్రూప్ నుంచి టాప్‌లో భారత్ ఉంది. వచ్చే ఆదివారం జరిగే సూపర్-4 మ్యాచ్‌లో భారత్‌తో పాక్ తలపడనుంది.సంక్షిప్త స్కోర్లు పాకిస్థాన్: 20 ఓవర్లలో 146/9 (ఫఖర్ జమాన్ 50, షహీన్ షా అఫ్రిది 29 నాటౌట్, సల్మాన్ ఆఘా 20, జునైద్ సిద్దిఖీ 4/18, సిమ్రన్‌జీత్ 3/26).యూఏఈ: 17.4 ఓవర్లలో 105 ఆలౌట్ (రాహుల్ చోప్రా 35, ధ్రువ్ పరాశర్ 20, అబ్రార్ అహ్మద్ 2/13, షహీన్ షా అఫ్రిది 2/16, హారిస్ రవూఫ్ 2/19). 4:

# బిజినెస్



## మూడో రోజు కూడా
# దుమ్మురేపిన స్టాక్ మార్కెట్..లాభాల జోరు



భారత స్టాక్ మార్కెట్ వరుసగా మూడో రోజూ (సెప్టెంబర్ 18, 2025న) లాభాలతో దూసుకెళ్లింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ రేట్లను 25 బేసిస్ పాయింట్లు తగ్గించి 4%-%4.25 శాతం తీసుకొచ్చిన నేపథ్యంలో ఈ ఉత్సాహం కనిపించింది. ఫెడ్ చైర్మన్ జెరోమ్ పావెల్ మరో రెండు రేటు కోతల సూచనలు ఇవ్వడం, 2026 వరకు ఈ ధోరణి కొనసాగవచ్చని చెప్పడం మార్కెట్‌కు సానుకూల సంకేతాలను పంపింది. ఇండియా విక్స్ ఉదయం వేళలో సెన్సెక్స్ 260.21 పాయింట్లు, అంటే 0.31 శాతం, ఎగసి 82,953.92 స్థాయికి చేరుకుంది. నిఫ్టీ కూడా 72.90 పాయింట్లు, అంటే 0.29 శాతం, పెరిగి 25,403.15కు చేరింది. దీంతో మార్కెట్‌లో సానుకూల వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో 1,656 షేర్లు లాభపడగా, 979 షేర్లు నష్టపోయాయి, 156 షేర్లు స్థిరంగా ఉన్నాయి. ఇండియా సూచీ మరో రెండు శాతం తగ్గి, మార్కెట్ అస్థిరత తగ్గుముఖం పట్టినట్లు సూచించింది.

టెక్ షేర్లు స్టార్ పెర్ఫార్మర్లు

నిఫ్టీ ఐటీ సూచీ అద్భుత ప్రదర్శనతో ముందంజలో నిలిచింది. అమెరికా రేటు కోతలు ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన అమెరికా ఆర్థిక వృద్ధికి తోడ్పడతాయని, ఇది భారత ఐటీ ఎగుమతి సంస్థలకు శుభవార్త అని నిపుణులు చెబుతున్నారు. , ఇన్ఫోసిస్, టెక్, విప్రో, మైండ్‌ట్రీ వంటి దిగ్గజ ఐటీ షేర్లు ఉదయం ట్రేడింగ్‌లో 2 శాతం వరకు లాభపడ్డాయి. ఫైనాన్షియల్, ఫార్మా, రియల్ ఎస్టేట్ రంగాలు కూడా ఈ ఉత్సాహంలో భాగమయ్యాయి. అయితే, మెటల్, బ్యాంక్ షేర్లు మాత్రం వెనుకబడ్డాయి. హిందుస్థాన్ జింక్, హిందాల్కో, %ాదీ×% వంటి సంస్థల షేర్లు ఒత్తిడిని ఎదుర్కొన్నాయి.

టెక్నికల్ విశ్లేషణ ఏం చెబుతోంది?

ఈ క్రమంలో మార్కెట్ 25,400%-%25,600 రేంజ్ దిశగా కదిలే అవకాశం ఉందని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్‌కి చెందిన ఆనంద్ జేమ్స్ అన్నారు. మార్కెట్‌కి పటిష్టమైన సపోర్ట్ 25,280 వద్ద ఉందన్నారు. అయితే, 25,200కు దిగితే మాత్రం 24,800 వరకు పడే అవకాశం ఉందని హెచ్చరించారు. మొత్తం మీద మార్కెట్‌కు ప్రస్తుతం విదేశీ సంకేతాలు సపోర్టుగా నిలుస్తున్నాయి.

# బీమా సుగమ్ పోర్టల్..
# అనేక రకాల సేవలు మొత్తం ఒకేచోట




భారతదేశంలో బీమా కొనుగోలు, క్లెయిమ్, సేవల ప్రక్రియలను మరింత సులభంగా, పారదర్శకంగా అందరికీ చేరువయ్యే ఉద్దేశంతో భారత బీమా నియంత్రణ, అభివృద్ధి ప్రాధికార సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో కొత్తగా బీమా సుగమ్ అనే డిజిటల్ పోర్టల్‌ను ప్రకటించింది. త్వరలో అందుబాటులోకి రానున్న ఈ పోర్టల్ ద్వారా జీవిత బీమా, ఆరోగ్య బీమా, వాహన బీమా వంటి అన్ని రకాల బీమాలను ఒకే చోట నుంచి కొనుగోలు చేయవచ్చు. దీంతోపాటు పాలసీ వివరాలు తెలుసుకోవడం, క్లెయిమ్ చేయడం కూడా సులభమవుతుంది. బీమా ప్రక్రియల్లో ఉండే ఇబ్బందులను తొలగించి వినియోగదారులకు ఒక డిజిటల్ వేదికగా బీమా సుగమ్ (ఉపయోగపడనుంది. ఈ ఏడాది డిసెంబర్‌లో దీని మొదటి దశ ప్రారంభం కానుంది. గతంలో జనరల్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ (నివేదికల ప్రకారం, ఈ పోర్టల్ ఏప్రిల్‌లో ప్రారంభం కావాల్సి ఉంది. కానీ కొన్ని కారణాల వల్ల ఇది వాయిదా పడింది. బీమా సుగమ్ అనేది భారతదేశ బీమా రంగంలో పారదర్శకత, సహకారాన్ని పెంపొందించే ఒక ఆన్‌లైన్ వేదిక. ఈ పోర్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ కౌన్సిల్, జనరల్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో రూపొందించబడింది. 2024 మార్చి 20న జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం బీమా సుగమ్ అనేది బీమా హోల్డర్లు, బీమా కంపెనీలు, మధ్యవర్తులు, ఏజెంట్ల కోసం పనిచేయనుంది. ఈ పోర్టల్ వినియోగదారులకు బీమా ప్రక్రియను సరళీకరించి, సౌకర్యవంతమైన అనుభవాన్ని అందించనుంది. బీమా సుగమ్ ఎలా పనిచేస్తుంది? వినియోగదారులు వివిధ బీమా పాలసీలను ఒకే చోట సరిపోల్చుకుని, తమ అవసరాలకు తగిన విధంగా ఒక దానిని ఎంపికను ఎంచుకోవచ్చు. బీమా పాలసీలను ఆన్‌లైన్‌లో సు[illegible]ప్రక్రియను ఈ పోర్టల్ ద్వారా తెలుసుకోవచ్చు. ఇది వినియోగదారులకు సమయం, శ్రమను ఆదా చేస్తుంది పాత పాలసీలను రెన్యూ చేయడం ఈ వేదిక ద్వారా ఈజీ అవుతుంది. ఈ పోర్టల్ దశలవారీగా అమలు చేయబడుతుంది. మొదటి దశలో భద్రత, నియమ నిబంధనలు నిర్ధారించడంపై ఫోకస్ చేస్తారు. ఆ తర్వాత నెలల్లో బీమా కంపెనీలతో ఇంటిగ్రేషన్ పూర్తైన తర్వాత ఈ పోర్టల్‌లో లావాదేవీలు ప్రారంభమవుతాయి.

# సెప్టెంబర్ 16న చేయకున్నా నో ప్రాబ్లం..
# ఇప్పటికైనా ఫైల్ చేయవచ్చు..




ఆదాయపు పన్ను రిటర్న్ ఫైలింగ్ సీజన్ ముగిసినట్టేనా, అంటే లేదు. సెప్టెంబర్ 16 తర్వాత కూడా లక్షలాది మంది ట్యాక్స్‌పేయర్లకు ఆలస్యంగా దాఖలు చేసే అవకాశం ఉంది. అసెస్‌మెంట్ ఇయర్ ) 2025-26, ఆర్థిక సంవత్సరం 2024-25 ఆధారంగా ఫైలింగ్ డెడ్‌లైన్‌ను ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ జులై 31 నుంచి సెప్టెంబర్ 16 వరకు ఉచితంగా ఐటీఆర్ ఫైల్ చేసే ఛాన్స్ ఇచ్చింది. ఈ డెడ్‌లైన్ మిస్ అయినవారు ఇప్పుడు బిలేటెడ్ రిటర్న్ ద్వారా డిసెంబర్ 31, 2025 వరకు ఫైల్ చేయవచ్చు. కానీ, ఆలస్యంగా చేస్తే ఫైన్‌లు, వడ్డీలు విధించబడతాయి. ఈ విషయంలో పన్ను చెల్లింపు దారులు ఎక్కువ ఆలస్యం చేయకుండా త్వరగా ఫైల్ చేయాలి. లేకపోతే రిఫండ్‌లు ఆలస్యమవుతాయని నిపుణులు చెబుతున్నారు. ఈ సంవత్సరం %×ు=% ఫైలింగ్ ప్రాసెస్‌లో ఎన్నో మార్పులు వచ్చాయి. మొదట్లో జులై 31 వరకు ఉన్న డెడ్‌లైన్‌ను, %జదీఞ% మే నెలలో సెప్టెంబర్ 15 వరకు పెంచింది. తర్వాత సోషల్ మీడియాలో వచ్చిన ఫిర్యాదులు, పోర్టల్ టెక్నికల్ ఇష్యూల కారణంగా మరో పొడిగింపు ఇచ్చింది. నాన్-ఆడిట్ ట్యాక్స్‌పేయర్లు (అంటే, వ్యాపారాలు కాకుండా సాధారణ విద్యార్థులు, ఉద్యోగులు, గృహిణులు) కోసం ఈ డెడ్‌లైన్ వర్తిస్తుంది. ఆడిట్ అవసరమైతే అక్టోబర్ 31 వరకు సమయం ఉంది. సెప్టెంబర్ 16 తర్వాత ఫైల్ చేయడం అంటే, అది 'బిలేటెడ్'గా పరిగణించబడుతుంది. ఇది సెక్షన్ 139(4) ప్రకారం డిసెంబర్ 31 వరకు చేయవచ్చు. సెక్షన్ 234% ప్రకారం లేట్ ఫీ విధించబడుతుంది.

# మళ్లీ పెరిగిన బంగారం, వెండి ధరలు..ఏ నగరాల్లో ఎలా ఉన్నాయంటే




బంగారం, వెండి కొనాలని చూస్తున్నవారికి మళ్లీ షాకింగ్ న్యూస్ వచ్చింది. సెప్టెంబర్ 18, 2025న ఉదయం 6 గంటల సమయంలో, గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,11,700కి చేరింది. 22 క్యారెట్ పసిడి 10 గ్రాములకు రూ.1,02,390గా ఉంది. నిన్నటి ధరలతో పోలిస్తే, ఇవి మళ్లీ పెరిగాయి. వెండి ధరల్లో కూడా మార్పులు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్, కేరళలో కేజీ వెండి రూ. 800 పెరిగి, రూ.1,44,900కి చేరింది.

దేశంలోని ప్రధాన నగరాల్లో ధరలు

దేశవ్యాప్తంగా బంగారం ధరలు చూస్తే, ప్రధాన నగరాల్లో కొంచెం వ్యత్యాసాలు ఉన్నాయి. ఢిల్లీలో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం రూ.1,11,850గా ఉంది. ముంబై, కోల్‌కతా, బెంగళూరు, హైదరాబాద్, కేరళ, పూణేలో రూ.1,11,700. చెన్నైలో మాత్రం కాస్త ఎక్కువగా రూ.1,12,030గా కలదు. వడోదరాలో రూ.1,11,730, అహ్మదాబాద్‌లో రూ.1,11,750. 22 క్యారెట్ ధరలు ఢిల్లీలో రూ.1,02,540, ముంబైలో రూ.1,02,390, చెన్నైలో రూ.1,02,690గా ఉన్నాయి.

వెండి రేట్లు ఇలా

ఇదే సమయంలో వెండి ధరలు పైపైకి చేరాయి. హైదరాబాద్, కేరళ, చెన్నైలో కేజీకి రూ.1,41,900. కానీ ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, పూణే, వడోదరా, అహ్మదాబాద్‌లో రూ.1,31,900. బెంగళూరులో రూ.1,37,300గా ఉంది. హైదరాబాద్, కేరళలో పెరుగుదల కనిపిస్తోంది. ఇది స్థానిక డిమాండ్, ట్యాక్స్‌లు, రవాణా ఖర్చుల వల్ల జరిగే మార్పులని నిపుణులు చెబుతున్నారు. పారిశ్రామిక డిమాండ్ కారణంగా వెండి ధరలు బంగారంతో పోలిస్తే ఎక్కువ హెచ్చుతగ్గులకు గురవుతున్నాయి.

ఎందుకు ఈ మార్పులు

మార్కెట్‌లో బంగారం ధరలు అమెరికా ఫెడరల్ రిజర్వ్ (ఫెడ్) వడ్డీ రేట్లు తగ్గించే అంచనాల వల్ల ప్రభావితమవుతున్నాయి. సెప్టెంబర్ 2025లో ఫెడ్ 25 బేసిస్ పాయింట్లు కట్ చేస్తుందని భావిస్తున్నారు. ఇది డాలర్ విలువను తగ్గించి, బంగారాన్ని ఆకర్షణీయంగా మారుస్తుంది. అమెరికాలో ఉద్యోగాల డేటా బలహీనంగా ఉండటం, జియోపొలిటికల్ టెన్షన్లు, రూపాయి క్షీణత వల్ల బంగారం ధరలు ఎక్కువగా పెరిగాయి. కానీ ఇప్పుడు స్వల్ప కరెక్షన్ జరుగుతోంది.

# కొత్త జీఎస్‌టీ రేట్లతో కస్టమర్లకు వల




న్యూఢిల్లీ: వచ్చే సోమవారం నుంచి అమలులోకి రానున్న జీఎస్టీ రేట్ల తగ్గింపును ముందుగానే వర్తింపచేస్తూ ఎయిర్ కండిషనర్ తయారీదారులు, డీలర్లు కస్టమర్ల నుంచి ముందస్తు బుకింగ్‌లు స్వీకరిస్తున్నారు. జీఎస్టీ రేట్ల తగ్గింపు ప్రభావంతో ఏసీలకు డిమాండు గణనీయంగా పెరుగుతుందన్న అంచనాతో వారు ఈ చర్య తీసుకున్నారు. తాము 10% జీఎస్టీ తగ్గింపు ప్రయోజనం మొత్తాన్ని వినియోగదారులకు బదిలీ చేస్తున్నామని, మోడల్‌ను బట్టి ఒక్కో ఏసీపై కస్టమర్‌కు రూ.4,000 వరకు ధర తగ్గుతుందని రూమ్ ఎయిర్ కండిషనర్ తయారీదారులు చెప్పారు. ప్రస్తుతం ఏసీలపై 28% జీఎస్టీ విధిస్తుండగా కొత్త విధానం కింద దాన్ని 18 శాతానికి తగ్గించారు. బ్లూస్టార్, హాయర్ వంటి కంపెనీలు ఇప్పటికే ప్రీ బుకింగ్ ప్రారంభించాయి. వేసవి తీవ్రత అధికంగా ఉన్న సమయంలో అకాల వర్షాల కారణంగా జూన్ త్రైమాసికంలో ఏసీల డిమాండు గణనీయంగా తగ్గింది. అంతేకాకుండా కస్టమర్లను ఆకర్షించేందుకు ఏసీ తయారీదారులు ఈజీ ఫైనాన్సింగ్, ఉచిత ఇన్‌స్టలేషన్, గ్యాస్ చార్జింగ్‌తో ఎక్స్‌టెండెడ్ వారెంటీ, జీరో కాస్ట్ ఈఎంఐ సదుపాయాలను తిరిగి ప్రారంభించాయి. ప్రీ బుకింగ్‌కు స్పందన బాగుందని, కొత్త జీఎస్టీ రేట్లు అమలులోకి వచ్చే రోజు అంటే 22వ తేదీన వారికి బిల్లు జారీ చేయనున్నట్లు బ్లూస్టార్ ఎండీ త్యాగరాజన్ చెప్పారు. జీఎస్టీ రేట్ల తగ్గింపుతో ఈ దీపావళి సీజన్‌లో తాము అమ్మకాల్లో రెండంకెల వృద్ధిని సాధించగలమన్న విశ్వాసాన్ని ఎలక్ట్రానిక్స్ తయారీ దిగ్గజం సోనీ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సునీల్ నయ్యర్ ప్రకటించారు. టీవీల ధరలు సగటున 7.5-8 శాతం తగ్గుతాయని ఆయన తెలిపారు. ప్రీమియం సెగ్మెంట్లో ఉన్న సోనీ కంపెనీ మోడల్‌ని బట్టి టీవీల ధర రూ.8,000-70,000 మధ్యలో తగ్గనున్నట్టు తెలిపింది.

# యెస్ బ్యాంక్‌లోని ఎస్‌బిఐ వాటాల విక్రయం

న్యూఢిల్లీ : ప్రయివేటు రంగంలోని ఎస్ బ్యాంక్‌లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ)కి ఉన్న వాటాల్లో కొంత మొత్తాన్ని విక్రయించింది. తన 13.18 శాతం వాటాను జపాన్‌కు చెందిన జపనీస్ బహుళజాతి ఆర్థిక సేవల సంస్థ సుమిటోమో మిత్సుయి బ్యాంకింగ్ కార్పొరేషన్ (ఎస్ఎంబిసి)కి రూ.8,889 కోట్లకు అమ్మేసింది. ఈ ఉపసంహరణ తర్వాత కూడా యెస్ బ్యాంక్‌లో ఎస్‌బిఐకి 10.8 శాతం వాటా ఉండనుంది. యెస్ బ్యాంక్‌లోని తమ 13.18 శాతం వాటాను విక్రయించామని బుధవారం దిగ్గజ సంస్థ ఎస్‌బిఐ వెల్లడించింది. ఇది భారత బ్యాంకింగ్ రంగంలో ఒక ముఖ్యమైన లావాదేవీగా నిలిచింది. యెస్ తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్న సమయంలో 2020లో ఆ బ్యాంక్ రీకన్‌స్ట్రక్షన్ స్కీమ్‌లో భాగంగా ఎస్‌బిఐ భారీగా వాటాలను కొనుగోలు చేసి ఆదుకున్న విషయం తెలిసిందే. ఆ తర్వాత యెస్ బ్యాంక్ స్థిరత్వానికి మద్దతుగా నిలిచింది. ఎస్‌బిఐ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపిన వివరాల ప్రకారం.. రూ.21.50 చొప్పున యెస్ బ్యాంక్‌లోని 413.44 కోట్ల షేర్లను ఎస్ఎంబిసికి విక్రయించింది. ఎస్ఎంబిసి జపాన్‌లో రెండో అతిపెద్ద బ్యాంకింగ్‌గా ఉంది. ఇది సుమారు 2 లక్షల కోట్ల డాలర్ల ఆస్తులను కలిగి ఉంది. ఈ లావాదేవీ రెగ్యులేటరీ, స్టాట్యూటరీ అనుమతులను పొందింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా కూడా అనుమతులిచ్చాయి.

TGTEL/25/A0348 TITLE: Sandhesham Times 3-82,Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508 206 Gmail : sandeshamtimes@gmail.com Website:https://sandeshamtimes.com Publisher Press (Name & Address) SUNDAY PRINTING PRESS 3-4297,SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADHESH-522 006